దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ యాదవ్ M.A, M.Ed, M.Phil, L.L.B


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 289 | ది. 28-1-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 289 | Date : 28-1-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం... పడగొట్టినవి నిలబెడదాం

- 10 జిల్లాల్లో 20కు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు
- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు
- గ్రామీణ రహదారుల నెట్ వర్క్, లాజిస్టిక్స్ అభివృద్ధిపై దృష్టి
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి,జనవరి 27 (వార్తాప్రభ) :** గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పతులను పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా చేపట్టే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమయంలో సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని... చాలా వరకు ప్రాజెక్టులను పెండిం గులో పెట్టేసిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని... అలాగే తక్కువ నిధులను కేటాయిస్తే త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ దిశగా సుమారు 20కు పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. సీమ ప్రాజెక్టులతో పాటు... ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం కుడి కాల్వ పనులు పూర్తి అయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లవచ్చన్నారు. అప్పుడు పోలవరం-వంశధార నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాధాన్యతల వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.



**ప్రపంచంలో అతిపెద్ద ఉద్యాన క్లస్టర్ గా రాయలసీమ..** ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు తెలిపారు. అలాగే ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లల్లో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని... ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్ గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ప్రాంతం ఉద్యాన రంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కన్పిస్తోందని.. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం డెవలప్ అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ తదితర లాజిస్టిక్స్ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పోర్టులు, ఆర్ అండ్ బి శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు:** వెలిగొండ ప్రాజెక్ట్ , కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, పాలేరు రిజర్వాయర్, మల్లెమడుగు లిఫ్ట్-రిజర్వాయర్, శ్రీ బాలాజీ రిజర్వాయర్, కుప్పం బ్రాంచ్ కెనాల్, పుంగనూరు బ్రాంచ్ కెనాల్, మూలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, హంద్రీ-నీవా ప్రధాన కాల్వ పనులు, అట్లూరుపాడు-మెర్లపాక ఎస్ఎస్ఎల్సీ, నీవా బ్రాంచ్ కెనాల్ పనులు, జీడిపల్లి-భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ఎత్తిపోతలు, అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు, పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కడప, కోడూరు వరకు గాలేరు-నగరి సుజల స్రవంతి, అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు, పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి-అలగనూరు-గాజులదిన్నె ప్రాజెక్టులు ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి



## మహాజాతరకు సర్వం సిద్ధం..

### రేపటి నుంచే మేడారం సమ్మక్క-సారలమ్మ సంబురం

- బుధవారం సాయంత్రం గద్దెపైకి సారలమ్మ
- తరలివస్తున్న భక్తజనంతో చిక్కబడుతున్న పరిసరాలు
- జాతర నిర్వహణకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు
- ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణపై పోలీసుల ప్రత్యేక దృష్టి
- 50 పడకల ఆస్పత్రితో పాటు 30 చోట్ల హెల్త్ క్యాంపులు
- 42,027 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బందికి విధులు

**వరంగల్,జనవరి 27 (వార్తాప్రభ) :** మేడారం మహాజాతరకు సర్వం సిద్ధమైంది. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు మహాజాతర ఘనంగా జరగనుంది. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం 8 జోన్లు, 42 సెక్టర్లుగా జాతరను విభజించి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 21 శాఖలకు చెందిన 42,027 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది మేడారంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జాతరలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు ఏఐ సహకారంతో అత్యాధునిక డ్రోన్లు, సీసీ కెమెరాలతో సన్నద్ధం అవుతున్నారు. అలాగే 20 లక్షల మంది భక్తులను సురక్షితంగా జాతరకు చేర్చేందుకు ఆర్టీసీ కార్యాచరణ రూపొందించింది. భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖతో పాటు నీటిపారుదలశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదిరత శాఖలన్నీ కూడా సిద్ధమయ్యాయి. భక్తులకు సెల్ సిగ్నల్స్ సమస్య ఉత్పన్నం కాకుండా భారీగా మొబైల్స్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారు.

**పోలీసు శాఖే కీలకం..** మేడారం జాతరలో అత్యంత కీలకమైనది పోలీస్ శాఖనే. ట్రాఫిక్‌తో పాటు శాంతిభద్రతల భారం ఆ శాఖపైనే ఉండటంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జాతరలో 13వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్పీలు, ఎసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు కూడా విధుల్లో చేరుతున్నారు. గత జాతరలో సుమారు 30వేల మంది భక్తులు తప్పి పోయిన నేపథ్యంలో ఈసారి జియోట్యాగ్ బెస్ట్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకవచ్చారు. వృద్ధులు, పిల్లలకు పస్రా, తాడ్వాయి మార్గాల్లో క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడుతారు. దీంతో ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలిసిపోతాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ప్రస్తుతం మేడారంలో అమలు చేస్తున్నారు. అలాగే శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని 12క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు.

## ఉన్నత ఉద్యోగాల్లో బీసీ బిడ్డలు..
## ఇదే కూటమి లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత
- త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్
- బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణిస్తాం
- గొల్లపూడి బీసీ భవన్ లో సివిల్స్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన మంత్రిసవిత
- అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**విజయవాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** ఉన్నత ఉద్యోగాల్లో బీసీ బిడ్డలు స్థిరపడి, పాలనలో కీలక భూమిక పోషించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలకు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందజేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరం గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్ ను మంగళవారం మంత్రి సవిత సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ అభ్యర్థులకు వివిధ సబ్జెక్టులకు చెందిన 43 రకాల మెటీరియల్ ను వారికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో ఉండే కీలక స్థానాల్లో బీసీ యువత ఉండాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. 16,457 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగానే, బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఆఫ్ లైన్ కోచింగ్ ప్రారంభించామన్నారు. ఇంటి వద్ద ఉండే మహిళలకు, పార్ట్ టైమ్ ఉద్యోగం చేసుకునే బీసీ అభ్యర్థుల కోసం ఉచిత ఆన్ లైన్ కోచింగ్ కూడా నిర్వహించామన్నారు.



## మున్సిపల్ ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్
## పార్టీలకు నో టైమ్..

**హైదరాబాద్, జనవరి 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మరో ఎన్నికల సంగ్రామానికి రంగం సిద్ధమైంది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలు ముగియగా.. ఆ హడావుడి తగ్గక ముందే మరో ఎన్నికలకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ సిద్ధమైంది. తాజాగా మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈసీ రిలీజ్ చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే, తాజా నోటిఫికేషన్‌తో ఈసీ అన్ని పార్టీలకు బిగ్ షాకిచ్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే.. అభ్యర్థులను ఖరారు చేసేందుకు కనీస సమయం కూడా ఇవ్వలేదు ఈసీ. రేపటి నుంచే(జనవరి 28వ తేదీ) నామినేషన్ల ప్రకియ ప్రారంభం అవుతుండటం.. కేవలం 3 రోజులు అంటే జనవరి 30 వరకు మాత్రమే నామినేషన్లకు అవకాశం కల్పించడంతో ఆయా పార్టీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఈసీ ఇచ్చిన మూడు రోజుల వ్యవధిలోనే అభ్యర్థులను ఖరారు చేసుకోవడం, వారికి బీఫాం ఇవ్వడం చేయాలంటే ఆయా పార్టీలకు పెద్ద టెన్షన్?తో కూడిన పనే అని చెప్పాలి. పైగా ప్రచారం చేసే సమయం కూడా పెద్దగా లేదు. ఫిబ్రవరి 11వ తేదీనే రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. దీంతో ప్రచారానికి కూడా ఎక్కువ సమయం లేకుండా పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 2,996 వార్డులకు ఎన్నికలు జరుగనుండగా.. ఆయా స్థానాల్లో పోటీ చేసేందుకు, ప్రధాన పార్టీల నుంచి టికెట్ పొందేందుకు ఎంతోమంది ఆశావహులు ఎదురు చూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని సమాచారం బయటకు వచ్చినప్పటి నుంచే ఆశావహులు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తూ వచ్చారు. గ్రౌండ్ లెవల్లో పనులు చేసుకుంటూనే.. పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైపోయారు. అయితే, ఆశావహులు ఎంతమంది ఉన్నప్పటికీ.. పార్టీల తరఫున టికెట్ మాత్రం కొందరికే వచ్చే అవకాశం ఉంటుంది. ఇందుకోసం అభ్యర్థుల బలాబలాలను పరిశీలించి.. ఎవరైతే గెలవగలరో వారికి మాత్రమే టికెట్ కేటాయిస్తారు. ఈ తతంగం అంతా చేయాలంటే ఖచ్చితంగా టైమ్ పడుతుంది. కానీ, ఈసీ మాత్రం రాజకీయ పార్టీలకు అంత టైమ్ ఇవ్వలేదు. కేవలం మూడు రోజులు మాత్రమే నామినేషన్లకు అవకాశం ఇవ్వడంతో.. ఆయా పార్టీల్లో, ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలని ఆశావహులు.. గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలని పొలిటికల్ పార్టీలు భావిస్తున్న తరుణంలో.. ఈసీ నోటిఫికేషన్ అందరి నోట్లో వెలక్కాయ పడినట్లుగా మారింది. అభ్యర్థులను ఎలా ఎంపిక చేయాలి.. ఎవరిని ఎంపిక చేయాలి.. టికెట్ ఆశించి భంగపడిన వారిని ఎలా కంట్రోల్ చేయాలా అని ఆయా పార్టీల పెద్దలు సతమతం అవుతున్నారు. అభ్యర్థుల ఎంపికల విషయంలో తొందరపడితే నష్టపోవచ్చనే భయం అన్ని పార్టీల నేతలను వెంటాడుతోంది. అలాగని నిదానంగా ఎంపిక చేయడానికి సమయం కూడా లేదు. దీంతో ముందు నుయ్యి.. ఎనుక గొయ్యి అన్నట్లుగా రాజకీయ పార్టీల పరిస్థితి తయారైంది.


### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, మహంతిపురం, గొల్లపాలెం గట్టు రోడ్డు, టిఎస్‌పి వీధి, డోరు నెం.6-13-129 కాపురస్తుడు నల్లమోతు వరప్రసాదరావు గారి కుమారుడు నల్లమోతు ధనశేఖర్ ప్రసాద్ అను నాపేరిట హైదరాబాద్ పాస్‌పోర్టు కార్యాలయంలో ది.13-11-2014లో జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. యం3464312 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ది.10-01-2026వ తేదీన మా ఇంటివద్ద నుండి వించిపేటలో జిరాక్సు సెంటరుకు వెళ్లుచుండగా మార్గమధ్యంలో జారిపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9848469773

### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, మహంతిపురం, గొల్లపాలెం గట్టు రోడ్డు, టిఎస్‌పి వీధి, డోరు నెం.6-13-129 కాపురస్తురాలు నల్లమోతు ధనశేఖర్ ప్రసాద్ గారి భార్య నల్లమోతు రాధిక అను నాపేరిట హైదరాబాద్ పాస్‌పోర్టు కార్యాలయంలో ది.31-10-2014లో జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. యం3265220 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ది.10-01-2026వ తేదీన మా ఇంటివద్ద నుండి వించిపేటలో జిరాక్సు సెంటరుకు వెళ్లుచుండగా మార్గమధ్యంలో జారిపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 8712805608


## కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు

- కాజులూరు మండలంలో అభివృద్ధి జోరు
- రూ. 1.79 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కూటమి పార్టీ సీనియర్ వాసంశెట్టి సత్యం



**కాజులూరు,జనవరి 27 (వార్తాప్రభ) :** రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటను మరింత వేగవంతం చేస్తోంది. పల్లెపాలెం గ్రామంలో రూ.84 లక్షల వ్యయంతో రెండు కీలక రోడ్డు పనులు, అలాగే రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మంగళవారం శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రజల అవసరాలే కేంద్రంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం స్పష్టం చేశారు. రోడ్లు, వైద్యం వంటి మౌలిక వసతులు బలోపేతం అయితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. అదే క్రమంలో కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సమస్యలు తీరడమే కాకుండా, రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను ఇప్పుడు అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని వాసంశెట్టి సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జె రాంబాబు, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి( డాక్టర్ బాబు) జె ఈ భవాని శంకర్, పల్లిపాలెం సర్పంచ్ వడ్డపాటి భాస్కరరావు, దుగ్గుదూరు సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్ , పిఏసిఎస్ అధ్యక్షులు కళ నరసింహమూర్తి , డీసీ చైర్మన్ చైతన్య కృష్ణ, బిజెపి ఇన్చార్జ్ దూడల శంకర్నారాయణ, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు దక్కిన గౌరవం పురస్కారం

● ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు అందుకున్న ఎంపిడివో పి.అనురాధ

● జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎంపీడీవో

● ఎంపీడీవో కు ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎంపీపీ ఇస్లావతు ప్రసన్నరాణి



**మైలవరం,జనవరి 27 (వార్తాప్రభ) :** విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించడం,జిల్లా ఉన్నతాధికారు లు,ప్రజాప్రతినిధుల ఆదేశాలను పాటిస్తూ మైలవరం మండలాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న మైలవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పి.అనురాధ కి అరుదైన గౌరవం పురస్కారం దక్కింది.77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పరిషత్ వారు ఎన్టీఆర్ జిల్లాలో ఉత్తమ సేవలందించే ఎంపీడీవో లకు బెస్ట్ ఎంపీడీవో అవార్డులను ప్రకటించింది. వీరిలో మైలవరం ఎంపీడీవో అనురాధ బెస్ట్ ఎంపీడీవో గా ఎంపికయ్యారు.ఈ నెల 26 వ తేదీ సోమవారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ చేతుల మీదగా ఎంపీడీవో పి.అనురాధ ఈ అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయడం, మండల డెవలప్మెంట్ యాక్టివిటీస్ లో ఉత్తమ ప్రతిభ చూపడంతో ఈ అవార్డు రావడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.జిల్లాలో మైలవరం మండలం తరపున ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు అందుకున్న ఎంపీడీవో అనురాధ కి స్థానిక ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజే శారు.

## ఘనంగా జవ జవహరుని జన్మదిన ఉత్సవ మహోత్సవ వేడుకలు



**విస్సన్నపేట,జనవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ మణికంఠ టీ టైం కూటమి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ జన్మదిన వేడుకలను కూటమిపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) ఆకుల రాధాకృష్ణ, జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, మార్గదర్శి అవార్డు గ్రహీత గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు, ఏ మల్లి, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ వడ్లమూడి చంటి, తాత కుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు, టిడిపి యువ నాయకులు కాకర్ల అప్పారావు, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ పల్లెపాశీ రాంబాబు, నందమూరి మౌనీ రామ్, మాజీ ఉపసర్పంచ్ దునక సత్యనారాయణ, రెడ్డి పండు,బీసీ నాయకులు వలగాని మాధవరావు, దాయక వెంకటనారాయణ, దళిత నాయకులు రంగారావు, ముత్తం శెట్టి వంశీ, మాజీ వార్డ్ మెంబర్ మువ్వా లక్ష్మీ కుమారి, అశోక్,కేజీ స్వామి ముస్లిం నాయకులు బహదూర్ భాష, పలగాని వెంకటేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీపీ గద్దల మల్లయ్య



**విస్సన్నపేట,జనవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కమ్మటూరు నందు జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాల వైద్య శిబిరాన్ని ఎంపీపీ గద్దల మల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విలువైన మందులను ఈ కార్యక్రమంలో భాగంగా గేదెలను ఆవులను మేకలను గొర్రెలను కోళ్లను పరీక్షించి రైతులకు అందించే ఆలోచన బాగున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను ) వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకులు బంద్ చేసిన సిబ్బంది




**తిరువూరు,జనవరి 27 (వార్తాప్రభ) :** తిరువూరు యునైటెడ్ ఫోరం బ్యాంకింగ్ యూనియన్ దేశవ్యాప్తంగా ఐదు రోజులు బంద్ చేయాలని పిలుపునివ్వటంతో తిరువూరు మండల పట్టణ బ్యాంకు సిబ్బంది అందరూ కలిసి భారతీయ స్టేట్ బ్యాంకు ఆవరణలో ధర్నా తమ న్యాయ మైన డిమాండ్లు పరిష్కరించే వరకు న్యాయపోరాటం ఆగదు పోరాడి మహక్కులు సాధించుకుంటాం అని నినాదాలు చేశారు ఎస్బిఐ ఎస్ యు ఎ ఏసి రీజనల్ సెక్రెటరీ బి ఎల్ హెచ్ ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బ్యాంకు యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు ప్రైవేటు ప్రభుత్వ పర్మినెంట్ తాత్కాలిక సిబ్బంది కలిసి ఒక ఐక్యవేదికగా ఏర్పడి స్టేట్ బ్యాంక్ ఆవరణలో ధర్నా చేపట్టడం జరిగింది డిసెంబర్ 2023 భారత ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగస్తులకు ఐదు రోజులు పని దినాలు ఏర్పాటు చేస్తామని ఒప్పుకోవటం జరిగింది దాని గురించి ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు దాని అమలు పరచాలని మా జీతాలు వదులుకొని ధర్నా చేయటం ఐదు రోజులు కొన్ని దినాలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వరకు ధర్నా కార్యక్రమాలు కొనసాగుతాయని సెక్రటరీ ప్రసాద్ తెలియజేశారు

## ముగిసిన మహా ప్రసాద లడ్డు ముద్దల పంపిణీ కార్యక్రమం



**విస్సన్నపేట,జనవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పద్మశాలి వీధిలో శ్రీ బద్రావతి సమేత స్వామి వారి కళ్యాణ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా ప్రారంభించారు. పెండెం వెంకట రామకృష్ణ మాస్టారుకు సంఘ అధ్యక్షుడు గుడ్డల రాంబాబు కార్యవర్గ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పద్మశాలి కుల బాంధవులకు ప్రతి ఒక్క కుటుంబానికి మహా ప్రసాద లడ్డు ముద్దల పంపిణీ జరిగింది.

## ఉత్తమ అంగన్వాడీ కార్యకర్త గా రాజ్యాలక్ష్మి



**పెనుగంచిప్రోలు,జనవరి 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో మోడల్ కాలని అంగన్వాడీ కేంద్రం ( సెంటర్ 12) కార్యకర్త మలిశెట్టి రాజ్య లక్ష్మి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. 77 వ గణతంత్రవేడుకల్లో భాగంగా కలెక్టర్ లక్ష్మి శా, సిపి రాజశేఖర్ బాబు, పిడి రుక్సానా బేగం చేతుల మీదుగా ఆమె మె మో శీ టో స్వీకరించారు. తన అంగన్వాడీ కేంద్రాన్నీ జిల్లా లోనే ఉత్తమ మైనది గా గుర్తించి అవార్డు అందించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ సహకరించిన అధికారులకు ధన్యవాదములు తెలిపారు..

## సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం భీమాబాయి మహిళా మండలి

-తెదేపా నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు



**కాకినాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, అనారోగ్య భారంతో బాధపడుతున్న కుటుంబాలు,దీర్ఘకాలిక రోగాలతో సతమతమవుతున్న వారి కోసం భరోసాగా నిలుస్తూ వెలుగులు నింపుతున్న సంస్థ భీమాబాయి మహిళా మండలి అని కాకినాడ సిటీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు ప్రశంసించారు. కాకినాడ రామారావుపేట పాము వారి వీధిలోని కమ్యూనిటీ హాల్లో భీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ముంథా తుఫాన్ రిలీఫ్ యాక్టివిటీస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతూ, పౌష్టికాహార లోపంతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లిపూడి వీరు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎలాంటి స్వార్థం లేకుండా నిరంతర సేవలు చేస్తూ,ఆపన్నుల పాలిటీ ఆత్మబంధువుగా భీమాబాయి మహిళా మండలి నిలుస్తోందని ముఖ్యంగా సంస్థ అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధని నాయకత్వంలో ఈ బృందం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు మేమున్నాం అనే భరోసా ఇవ్వడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు. భీమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు వాశంశెట్టి నందివర్ధని మాట్లాడుతూ సేవే మా లక్ష్యం. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం కారణంగా ఎవ్వరూ నిరాశ చెందకూడదన్నదే మా తపన. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సహకారంతో భవిష్యత్?లో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, సామర్లకోట మండలాలకు చెందిన పలువురు బాధిత కుటుంబాలకు సుమారు రూ .9 వందలు విలువ చేసే పౌష్టికాహార కిట్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సహాయం అందడంతో వారు భీమాబాయి మహిళా మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో సేవా భావనను పెంపొందిస్తూ, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న భీమాబాయి మహిళా మండలి సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## అవనిగడ్డ నియోజకవర్గంలో బ్యాంకుల బంద్ విజయవంతం..




**అవనిగడ్డ,జనవరి 27 (వార్తాప్రభ) :** వారానికి ఐదు రోజుల పనిదినాల హామీ అమలు సహా తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (జెఎసి )ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె అవనిగడ్డ నియోజకవర్గంలో విజయవంతమైంది.నియోజకవర్గ ప్రధాన వాణిజ్య కూడలి అయిన చల్లపల్లిలో ఎస్ బి ఐ బ్రాంచ్ వద్ద స్టేట్ బ్యాంక్ సహా వివిధ బ్యాంకుల సిబ్బంది యుఎఫ్ బియు ఆధ్వర్యంలో పెద్దపెట్టున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు జెఎసి ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం 2023 డిసెంబర్ లో హామీ ఇచ్చిన విధంగా వారానికి ఐదు రోజుల పనిదినాల విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల లేబర్ కమిషనర్ తో జెఎసి చర్చలు విఫలం కావడంతోనే అనివార్య పరిస్థితుల్లో సమ్మె చేయాల్సి వచ్చిందన్నారు.అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు ఆరు మండలాల్లోని అన్ని జాతీయ, గ్రామీణ బ్యాంకు శాఖల సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. జెఎసి ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో పూర్తిస్థాయిలో ఉద్యోగులు పాల్గొన డంతో నియోజకవర్గంలో ఏ ఒక్క బ్యాంకు తాళాలు తెరుచుకోలేదు.

## కీర్తిరాయునిగూడెంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

● శంకుస్థాపన చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం,జనవరి 27 (వార్తాప్రభ) :** మైలవరం మండలంలోని కీర్తిరాయుని గూడెం గ్రామంలో రూ. 25 లక్షలతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం యువగళం పాదయాత్ర మూడేళ్ళు పూర్తి అయిన సందర్భంగా మైలవరం మండలం లోని కీర్తిరాయునిగూడెంలో ఎమ్మెల్యే కేకు కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా సమాజంలోని పేదరిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు పనిచేసి మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.పల్లెపండుగ 2.0తో గ్రామాల్లో విస్తృతస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్న ట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవిలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు




**పెడన,జనవరి 27 (వార్తాప్రభ) :**నందమూరు శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా రవాణా శాఖ అధికారులు నిర్వహించారు. మచిలీపట్నం డివిజన్ రవాణా శాఖ అధికారులు సిద్ధిక్ సోని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. వాహన యజమానులు కచ్చితంగా నిబంధనల పాటించి ప్రమాదాలను నివారించాలని అన్నారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు గుర్తులపై కూడా పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మెహర్ ప్రసాద్ గుడివాడ కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబా ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజా రమేష్ వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు

## మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన ఉన్నతాధికారుల బృందం



**మైలవరం,జనవరి 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు, మైలవరం,రెడ్డిగూడెం మండలాలలో ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు మరియు మామిడి పరిశోధన స్థానం, నూజివీడు శాస్త్రవేత్తల బృందం మామిడి తోటలను పరిశీలించారు. మామిడిలో పూత ఎంత శాతం వచ్చింది, మామిడి పూత దశలో ఆశిం చు చీడపీడలు, పిందె కట్టు శాతం ఎంత ఉంది తదితర అంశాలను ఉన్నతాధికారుల బృందం పరిశీలించి రైతుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.పూత దశలో ఆశించు తేనె మంచుపురుగు, తామర పురుగు, మచ్చ మరియు బూడిద తెగులు తదితర చీడపీడలపై రైతులు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై రైతులను వివరించారు.మామిడి పరిశోధనా స్థానం కీటక శాస్త్రవేత్త జి.శాలి రాజు, తేనె మంచు పురుగు మరియు తామర పురుగు నివారణకు ఇమిడా క్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా థయోమిథాక్సమ్ 0.3 గ్రాములు మందును వేప నూనెతో కలిపి పిచికారి చేయాలన్నారు. ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ (ఫ్రూట్స్) యం. దేవ ముని రెడ్డి మాట్లాడుతూ మామిడి పండు యొక్క నాణ్యత పెంపొందించుటకు మరియు అధిక ధర పొందుటకు రైతులు ఫ్రూట్ కవర్స్ (పండు కవర్లు) తప్పనిసరిగా వినియోగించాలని రైతులకు సూచించారు. ఫ్రూట్ కవర్స్ కొనుగోలు కు ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం రాయితీతో హెక్టార్ కు రూ. 15000 లు రాయితీ ఉందని గరిష్టంగా ఒక రైతుకి రెండు హెక్టార్లకి రూ. 30 వేలు రాయితీ ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ పర్యటనలో జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఉద్యాన అధికారులు సొహైల్ అహ్మద్, నరేంద్ర, వేణుమాధవ్, గ్రామ ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భద్రరాజు కుటుంబానికి బుల్లెట్ ధర్మారావు వితరణ



**కృత్తివెన్ను,జనవరి 27 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం పెద చందాల గ్రామానికి చెందిన రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బాడిత రామశ్రీను సత్యనారాయణ(భద్రరాజు) ఇటీవల గుండెపోటుతో మరణించగా తెలిసి ఆయన స్వగృహానికి మంగళవారం వెళ్లి రాధా రంగా మిత్రమండలి రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు & జనసేన నాయకులు బుల్లెట్ ధర్మారావు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా భద్రరాజు పిల్లలు బాడిత రాజ్యలక్ష్మి వెంకటాద్రి నాయుడు లకు వారి చదువులకు గాని పుస్తకాల కొరకు ఆయన 5 వేలు రూపాయలను వితరణ అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి రాధా రంగా మిత్రమండలి సభ్యులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ భద్రరాజు అందరిని కలుపుకుపోయే వ్యక్తి అని ఆయన లేని లోటు వాళ్ళ కుటుంబానికి తీర్చలేనిదని భౌతికంగా భద్రరాజు మనకు దూరమైన ఆయన గ్రామానికి రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో చేసిన సేవలును కొనియాడినారు. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు వన్నెంరెడ్డి ప్రసాదు బత్తిన రమేష్ కొప్పునీడి శివమణి కొక్కు మహేష్ గుడిసేవ విజయకుమార్ దాసి రాజేషు నాగిడి నాగార్జున(సర్పంచ్) బాడిత నాగబాబు అద్దాల శేఖర్ తోట ప్రకాశరావు కోప్పినీడి నరసిం హస్వామి కాజా మణికంఠ ఆలపాటి రాంబాబు బాడిత సోమేశ్వరరావు ఇల్లూరి సాయి బాడిత రాంబాబు బుద్దన పండు చిలంకుర్తి విజయ్ బాడిత చంద్రావు పంచకర్ల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు స్ఫూర్తి స్టడీ మెటీరియల్ పంపిణీ



**మైలవరం(చంద్రగూడెం),జనవరి 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 'కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ -- ప్రేరణ, స్ఫూర్తి, భవితకు భరోసా' టెన్త్ క్లాస్ స్టడీ మెటీరియల్స్(2025-26) ను మంగళవారం స్థానిక పిఏసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం. శ్రీనివాసరావు, నీటి సంఘ అధ్యక్షుడు పి. రాంబాబు, ఆర్.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయబోయే విద్యార్థినీ,విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగడానికి, ఆత్మవిశ్వాసం తో సులువుగా చదివి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా ఈ 'స్ఫూర్తి' స్టడీ మెటీరియల్?ను ప్రత్యేకంగా రూపొందించారని తెలిపారు.ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పాఠశాలకు మంచి ఉత్తీర్ణత శాతం తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శివ పార్వతి, ఉపాధ్యాయులు సి.హెచ్. గాంధీ, టి.సుమిత్రాదేవి,బి.సూర్య, ఎం. రవి కుమార్, జి. రాజ్యలక్ష్మి, జి. రామకృష్ణ, వి. హర్ష నందిని తదితరులు పాల్గొన్నారు.

## సున్నంపాడు గ్రామ పంచాయితీ సెక్రటరీ హరికృష్ణ కు ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు

● జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న లేళ్ళ హరికృష్ణ



**జి.కొండూరు,జనవరి 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం సున్నంపాడు గ్రామపంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న లేళ్ళ హరికృష్ణ కు ఉత్తమ గ్రామ పంచాయతీ సెక్రటరీగా అవార్డు అందుకున్నారు. జిల్లా పంచాయితీ రాజ్ ఉన్నతా ధికా రులు ఆదేశాలను పాటిస్తూ సున్నంపా డు గ్రామంలో నూటికి నూరు శాతం హౌస్ టాక్స్ (ఇంటి పన్నులు) వసూలు చేయడంతో జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు హరికృష్ణ ను జి.కొండూరు మండలంలో ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా ప్రకటించారు.77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ నెల 26 వ తేదీ సోమవారం విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ చేతుల మీదగా హరికృష్ణ ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు,ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## తిరువూరు పట్టణంలో "అన్న క్యాంటీన్‌ను ఆర్డీఓ కె. మాధురి ఆకస్మికంగా తనిఖీ



**తిరువూరు,జనవరి 27 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలో "అన్న క్యాంటీన్‌ను ఆర్డీఓ కె. మాధురి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్, తిరువూరు మరియు మునిసిపల్ కమిషనర్ పాల్గొని భోజనాన్ని స్వయంగా రుచి చూసి ఆహార నాణ్యతను పరిశీలించారు.అదేవిధంగా ఎవరి ప్లేట్లను వారే తిన్న తర్వాత శుభ్రం చేయాలని క్యాంటీన్ సిబ్బంది తెలియ జేయడం జరుగుతుందని నాదృష్టి కి వచ్చిందని అలా జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. పరిసరాలు శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, వినియోగదారు లకు సరైన శుభ్రమైన ప్లేట్లలో భోజనం అందుతున్నాయా అని పరిశీలించారు. క్యాంటీన్ రికార్డులలో అసలు వినియోగదారుల మొబైల్ నంబర్లను నమోదు చేయకుండా సిబ్బంది మొబైల్ నంబర్లను నమోదు చేసిన అంశాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే సరిచేయాలని ఆదేశించారు. క్యాంటీన్ పరిసర ప్రాంతాల శుభ్రతను కూడా తనిఖీ చేసి, పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని సూచనలు చేశారు.

# బ్యాంకర్ల నిరసన సెగ!!

- గోదావరిఖనిలో హోరెత్తిన బ్యాంకర్ల గళం
- 5రోజుల పనిదినాలకై దేశవ్యాప్త సమ్మె సక్సెస్
- ర్యాలీ చేపట్టిన ఎస్బీఐ, యూబీఐ, కేడీసీసీ ప్రతినిధులు






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక గోదావరిఖనిలో బ్యాంక్ ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ నుండి ప్రధాన చౌరస్తా వరకు సాగిన ఈ ప్రదర్శనలో సుమారు 100 మందికి పైగా ఉద్యోగులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. వారానికి ఐదు రోజుల పని దినాలను అధికారికంగా ప్రకటించాలనే ప్రధాన డిమాండుతో బ్యాంకింగ్ సేవలను నిలిపివేసి రోడ్డెక్కారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) నాయకులు నరేష్, సతీష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) నేత ఉదయ్ కుమార్, కేడీసీసీ ప్రతినిధులు దిలీప్, సాగర్ రెడ్డి, శ్రీనివాస్?లతో పాటు అన్ని బ్యాంకుల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు బ్యాంక్ మేనేజ్?మెంటులు వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ సమ్మె కారణంగా స్థానికంగా బ్యాంకింగ్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయి, ఉద్యోగుల నినాదాలతో మున్సిపల్ చౌరస్తా అలాగే గోదావరిఖని ప్రధాన చౌరస్తా హోరెత్తింది.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

***జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్***



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.రామవరం సాధన గ్రౌండ్ లో గెట్ టు గెదర్ లెజెండ్స్ క్రికెట్ పోటీలలో ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన యంగ్ స్టార్స్ టీమ్ కు కప్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలకు వయస్సుతో సంబంధం ఉండదని ఈ టోర్నమెంట్ ద్వారా నిరూపితమైందన్నారు ప్రతీ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా జరగడం గొప్ప విషయమన్నారు.క్రికెట్ పోటీలు నిర్వహించడం ప్రస్తుత తరుణంలో అంత ఆషామాషీ విషయం కాదని పేర్కొన్నారు.ప్రతీ పోటీల్లో గెలుపు,ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్తు లో గెలుపొందుటకు కృషి చేయాలన్నారు.ఫైనల్ మ్యాచ్ యంగ్ స్టార్స్ జట్టుకి,సింగరేణి లెవన్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సింగరేణి లెవెన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 73 పరుగులు చేయగా యంగ్ స్టార్స్ లెవెన్ జట్టు 6 ఓవర్లలోనే 74 పరుగులు చేసి గెలుపొందారు.యంగ్ స్టార్ జట్టు క్రీడాకారుడు విజయ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా ట్రోఫీ గెలుపొందారు.ఈకార్యక్రమంలో తోట వెంకట్,దేవర్ల రాజు,యెర్రా లింగేశ్,రాజా రమేష్,పుష్పరాజ్,కందుల నాగేశ్వరరావు,దుస్యంత్ తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి లో అన్ని ఎక్స్ ప్రెస్ ట్రైన్స్ నిలపాలి





**హైదరాబాద్ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నేరెడిమేట్ లో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ నూతనంగా నిర్మించే ఆర్ యూ బి నిర్మాణానికి , సఫిల్ గూడా వద్ద నూతన సబ్ వే కోసం ఎంపీ ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నూర్ జెడ్ ఆర్ యూసిసి సభ్యులు , భరద్వాజ్, డీర్ యూ సీసీ సభ్యులు అనిత, ఎంపీ , ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో మల్కాజగిరిలో అన్ని ఎక్స్ప్రెస్ ట్రైన్స్ నిలపాలని, గౌతమ్ నగర్ వద్ద నూతన ఆర్ యూ బి నిర్మించాలని, చర్లపల్లి నుండి మల్కాజగిరి మీదుగా ఎం ఎం టి ఎస్ రైళ్లు నడపాలని, ఆనందబాగ్, లయోలా కాలేజీ , ఉప్పరగూడ వద్ద నూతన ఎం ఎం టి ఎస్ స్టేషన్స్ నిర్మాణానికి రైల్వే శాఖకు పంపిన ప్రతిపాదనలు ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ, ఎమ్మెల్యే, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ లను కోరారు. ఈ సందర్భంగా నూర్, భరద్వాజ్ సికింద్రాబాద్ డిఆర్ ఎమ్ గోపాలకృష్ణన్ ను శాలువా, మొమెంటోతో సత్కరించారు.

# కోడిని కోసే వేళ..... కోడ్ కూసింది!!

- ఓవైపు సమ్మక్క సారలమ్మ జాతర ● మరోవైపు మున్సిపల్ ఎన్నికల సందడి
- 11న ఎన్నికలు... 13న రిజల్ట్ ● టైం తక్కువ... హడావుడి ఎక్కువ ● ఇక తేల్చుకుందాం అంటున్న అభ్యర్థులు







**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. ఒకవైపు అశేష జనవాహిని ఎదురుచూస్తున్న సమ్మక్క-సారలమ్మ జాతర సంబరాలు అంబరాన్నంటుతుంటే, అదే సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. “కోడిని కోసే వేళ.. కోడ్ కూసింది” అన్నట్లుగా, భక్తి పారవశ్యంలో ఉన్న అభ్యర్థులు ఇప్పుడు ఓట్ల వేటలో బిజీ కానున్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని 2026 మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్?ను అధికారికంగా విడుదల చేశారు. జనవరి 28 ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం. జనవరి 30 నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11 ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్. ఫిబ్రవరి 13 ఓట్ల లెక్కింపు అలాగే ఫలితాల వెల్లడి. నోటిఫికేషన్ విడుదలైన రోజు నుండి కేవలం రెండు వారాల వ్యవధిలోనే పోలింగ్ జరగనుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఒకవైపు జాతర పనుల్లో నిమగ్నమైన ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం, మరోవైపు తక్కువ సమయంలోనే ప్రచారాన్ని ముగించడం అభ్యర్థులకు పెద్ద సవాలుగా మారింది. టైం తక్కువ.. హడావుడి ఎక్కువ అన్నట్లుగా ఉంది ప్రస్తుత పరిస్థితి. వార్డుల్లో ఇప్పటికే ‘బస్తీ మే సవాల్’ అంటూ అభ్యర్థులు రంగంలోకి దిగారు. మొత్తానికి, మేడారం జాతర మొక్కులు తీర్చుకుంటూనే, మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడానికి అభ్యర్థులు వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగిపోయారు. గెలుపు గుర్రాలు ఎవరో తేలాలంటే ఫిబ్రవరి 13 వరకు వేచి చూడాల్సిందే.

# మేడారం జాతరకు విద్యార్థి సేవ సైన్యం!!

- గిరిజన కుంభమేళాకు వాలంటీర్ల దళం ● అమ్మవారి చెంతకు 60 మంది ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ క్యాడెట్స్ ● సేవలో సిద్ధం.. క్రమశిక్షణలో మేటి ● భక్త జన సేవయే పరమావధి ● వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంపొందించడమే లక్ష్యమన్నారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాంబశివరావు. ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న ఈ మహా ఉత్సవంలో వాలంటీర్లుగా సేవలందించేందుకు కళాశాలకు చెందిన 60 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, అలాగే ఎన్.సి.సి. క్యాడెట్లు ఈరోజు మేడారం బయలుదేరి వెళ్లారు. అమ్మవారి గద్దెల వద్దకు చేరుకున్న విద్యార్థులకు స్థానిక ఏసీపీ స్థాయి అధికారి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించనున్నారు. జాతరలో భారీగా తరలివచ్చే భక్తులకు తోడుగా ఉండటం, క్యూ లైన్ల నిర్వహణ, వృద్ధులు అలాగే పిల్లలకు సహాయం చేయడం వంటి అంశాలపై అధికారుల దిశానిర్దేశం చేస్తారు. ముఖ్యంగా డ్యూటీలో ఉండగా పాటించవలసిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీసు అధికారులు విద్యార్థులకు వివరించనున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివ రావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే సామాజిక సేవ పట్ల మక్కువ పెంచుకోవాలని, ఇలాంటి మహా ఉత్సవాల్లో వాలంటీర్లుగా పనిచేయడం వల్ల నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం. నరేష్, డా. డి. కిరణ్మయి మాట్లాడుతూ....... విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను, అధికారుల పనితీరుపై అవగాహనను పెంపొందించడమే ఈ వాలంటీర్ సర్వీస్ ముఖ్య ఉద్దేశ్యం అని క్రమశిక్షణతో కూడిన సేవలందించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి అని తెలిపారు.

# రామగుండంలో కమీషన్ల పాలన!!

- నిర్లక్ష్యానికి నిలువుటద్దం కాంగ్రెస్ పాలన ● అటకెక్కిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ● అభివృద్ధి పనుల పేరుతో అక్రమాలు ● పాత డ్రైనేజీలే మళ్ళీ తవ్వుతారా? ● ఎమ్మెల్యే రెండేళ్ల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్ షీట్ ● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రస్తుత ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అవగాహన రాహిత్యం వల్ల రామగుండం అభివృద్ధి కుంటుపడుతోందని, కేవలం కమీషన్ల కోసమే పాత పనులను కూల్చి కొత్తవి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్?ను సందర్శించిన ఆయన, ఎమ్మెల్యే రెండేళ్ల పాలనపై ఛార్జ్ షీట్ విడుదల చేస్తూ ప్రజాధనం వృధా అవుతోందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం గ్రాంట్స్, టియుఎఫ్ఐడి, అమృత్ అలాగే డిఎంఎఫ్టి నిధుల ద్వారా మంజూరైన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను ప్రస్తుత ఎమ్మెల్యే విస్మరించారని, కేవలం కమీషన్ల కోసమే పాత లైట్లను తొలగించి కొత్తవి వేయడం, ఉన్న డ్రైనేజీలను కూల్చి తిరిగి నిర్మించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నాలుగున్నర కోట్ల రూపాయలతో కేసీఆర్ మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను రెండేళ్లుగా గాలికి వదిలేశారని, దీనివల్ల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పరిస్థితులపై అవగాహన లేని ఎమ్మెల్యే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, తక్షణమే రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మూల విజయ రెడ్డి, కౌశిక హరి, నారాయణదాసు మారుతి, కల్వచర్ల కృష్ణవేణి, కోడి రామకృష్ణ , తదితరులు పాల్గొని ఎమ్మెల్యే తీరును నిరసించారు.

# కాంగ్రెస్ ఫ్లెక్సీలపై బీజేపీ ఫిర్యాదు!!

- చట్టం అందరికీ సమానం కాదా? ● ప్రతిపక్షాలకేనా ఎన్నికల నిబంధనలు? ● మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్?కు డిమాండ్ ● జర “గా” పని చూడండి....చేయండి ● బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ ● బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల నిబంధనలు అమలులోకి వచ్చాయని, అయితే గోదావరిఖని పట్టణంలో అధికార కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు ఎందుకు తొలగించడం లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, నియోజకవర్గ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ తీవ్రంగా ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానమని, కేవలం ప్రతిపక్ష నాయకుల ఫ్లెక్సీలను మాత్రమే తొలగిస్తూ పక్షపాత వైఖరి ప్రదర్శించడం సరికాదని వారు మండిపడ్డారు. సాక్షాత్తు మున్సిపల్ కార్యాలయం ఎదుటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నా అధికారులు నిర్లక్ష్యం వహించడంపై అసిస్టెంట్ కమిషనర్?కు ఫిర్యాదు చేస్తూ, వెంటనే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో అధికార పార్టీ అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు నిబంధనలకు విరుద్ధమని, వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. “జర గా పని చూడండి.. నిబంధనల అమలులో జాప్యం చేయకండి” అని అధికారులను హెచ్చరిస్తూ, ఒకవేళ మున్సిపల్ యంత్రాంగం స్పందించకుంటే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి నేరుగా ఫిర్యాదు చేస్తామని నాయకులు మాదరబోయిన రాకేష్, కొమ్ము శ్రీనివాస్, జనగామ శివరామకృష్ణ తదితరులతో కలిసి హెచ్చరించారు.

# సర్వీస్ రోడ్డుపై ఆక్రమణలు తొలగించిన ట్రాఫిక్ పోలీస్



**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):**మియాపూర్ బస్టాప్ సమీపంలోని సర్వీస్ రోడ్డుపై అక్రమంగా ఏర్పాటైన ఆక్రమణలను మియాపూర్ ట్రాఫిక్ పోలీస్?లు బుధవారం తొలగించారు.జీహెచ్ఎంసీ కూకట్?పల్లి టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్?లో ప్రజలకు,వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించారు.ట్రాఫిక్?కు అంతరాయం కలిగించే అక్రమ ఆక్రమణలను ఇకపై సహించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు.మళ్లీ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## హైదరాబాద్

# స్థానిక యుద్ధానికి మేం సిద్ధం

**తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ భద్రాద్రి అధ్యక్షులు కట్ట సతీష్**



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, జిల్లా లో బహుజనుల రాజ్యాధికార సాధనగా భవిష్యత్తు పోరాట లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ అన్నారు. కొత్తగూడెంలోని నందా తండాలో నూతన జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాబోయే కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు అశ్వరావుపేట, మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీట్లు కేటాయించి అన్ని స్థానాల్లో బహుజనులను గెలిపించేందుకు తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ముందుకు వచ్చిందన్నారు. అణగారిన వర్గాల ప్రజలంతా ఏకతాటిపై వచ్చి ఐకమత్యంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులను కార్పొరేటర్, కౌన్సిలర్ లుగా గెలిపించుకుంటేనే రాజ్యాధికారం మన చేతుల్లో ఉంటుందన్నారు. బహుజన సిద్ధాంతంతో పోరాటం చేస్తేనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యమవుతుందని కట్ట సతీష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మూడ్ వీరన్న, యూత్ ప్రెసిడెంట్ గుగులోత్ పృథ్వి, సోషల్ మీడియా ఇంచార్జి కాకటి శ్రీకాంత్, మైనారీ సెల్ ప్రెసిడెంట్ కప్పల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె!!

- ఐఎఫ్టీయూ వాల్ పోస్టర్ విడుదల ● కేంద్ర పాలకులారా... కార్మికులను కట్టు బానిసలుగా మార్చొద్దు 4 లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి ● ఎల్ఐసీలో విదేశీ పెట్టుబడుల అనుమతి దేశానికే ప్రమాదం ● ఆశా, అంగన్‌వాడీ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయండి
- జాతీయ అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, నాయకులు విశ్వనాథ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)** హైదరాబాద్‌లోని సీపీ భవన్? లో ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడపత్రికను ఐఎఫ్టీయూ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, నాయకులు విశ్వనాథ్, విజయ్ మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లు కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తున్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, విద్యుత్ సవరణ చట్టం-2025, విత్తన సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని, ఎల్?ఐసీలో 100% విదేశీ పెట్టుబడులను నిలిపివేయాలని వారు కోరారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తూ, కాంట్రాక్ట్, అవుట్?సోర్సింగ్, ఆశా, అంగన్?వాడీ వర్కర్లను విస్మరిస్తున్న పాలకుల తీరును నిరసిస్తూ ఈ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను వీడకుంటే కార్మిక వర్గం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు సరళక్క, పీడీఎస్?యూ నాయకులు గణేష్, వంశీ తదితరులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జగద్గిరిగుట్టలో గుర్తుతెలియని వృద్ధుడు మృతి



**జగద్గిరిగుట్ట, జనవరి 27, (వార్తాప్రభ) :**స్థానిక శ్రీనివాస్ నగర్ బస్టాప్ సమీపంలో ఓ గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగద్గిరిగుట్ట రోడమేస్త్రి నగర్?కు చెందిన మహమ్మద్ ఇమాద్ యూసుఫ్ అనే వ్యక్తి శ్రీనివాస్ నగర్ బస్టాప్ వద్ద టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. సోమవారం (జనవరి 26) సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో తన దుకాణం తెరిచేందుకు వెళ్లగా, షాపు ముందు ఒక వృద్ధుడు సుమారు 65 నుండి 70 ఏళ్ల వయస్సు పడిపోయి ఉండటం గమనించారు. దుకాణదారుడు వెంటనే 108 అంబులెన్స్?కు సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి పరీక్షించగా, ఆ వృద్ధుడు అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. అనంతరం డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జగద్గిరిగుట్ట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు నీలం రంగు స్వెటర్, దానిపై తెల్లటి చొక్కా, మరియు నీలం రంగు లుంగీ ధరించి ఉన్నాడు. స్థానికంగా విచారించగా, సదరు వృద్ధుడు గత కొంతకాలంగా అదే పరిసరాల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. వృద్ధాప్య సమస్యలు లేదా అనారోగ్యం కారణంగానే మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు మృతదేహాన్ని సికింద్రాబాద్?లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎడిటోరియల్

## విజయసాయిరెడ్డి సైతం పాదయాత్ర... జగన్ కంటే ముందే ?

వైసీపీ మాజీ నేత, మాజీ ఎంపీ వి విజయసాయిరెడ్డి నేను సైతం అంటూ పాదయాత్రకు సిద్ధపడుతున్నారని ప్రచారం సాగుతోంది. విజయసాయిరెడ్డి తాజాగా ఒక స్టేట్మెంట్ ఇచ్చారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోలేదు అని. అంతే కాదు జస్ట్ గ్యాప్ మాత్రమే ఇచ్చాను అని. గత ఏడాది జనవరి 25న తాను రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నాను అని ఈ ఏడాదితో తాను పెట్టుకున్న గడువు పూర్తి అయింది అని చెప్పకనే చెప్పారు. అందువల్ల తాను రాజకీయంగా ఇంకా చురుకుగా ఉంటాను అని సంకేతాలు ఇచ్చేశారు. అంతే కాదు తాను చేరబోయేది ఏ పార్టీలో అన్నది కూడా తొందరలో చెబుతాను అని ఆయన అంటున్నారు.: ఇదిలా ఉంటే విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో చాలా కాలం పాటు ఉన్నారు. ఆయనకు ఏపీ రాజకీయాల మీద అవగాహన ఉంది. దాంతో ఆయన ప్రజలలో ఏముందో జనం భావన ఏమిటి అన్నది తెలుసుకోవడానికి పాదయాత్రకు సిద్ధమవుతున్నారు అని అంటున్నారు. అంతే కాదు ప్రతీ జిల్లాలో ఆయనకు వైసీపీ నుంచి తెలిసిన వారు ఉన్నారు. దాంతో ఆయన జనంలోకి వెళ్తే ఆదరణ ఎలా ఉంటుందో అలాగే తనతో నడచి వచ్చే వారు ఎవరో స్వయంగా తెలుసుకుంటారు అని అంటున్నారు. ఆ మీదట అన్నీ ఆలోచించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేయవచ్చు అన్నది విజయసాయిరెడ్డి మాస్టర్ ప్లాన్ గా ఉంది అని అంటున్నారు. విజయసాయిరెడ్డికి బీజేపీ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయని అంటారు. అయితే బీజేపీ ఏపీ కూటమిలో ఉంది. దాంతో బీజేపీలో చేరేందుకు ఆయనకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రచారం అయితే చాలా కాలంగా సాగుతోంది. దాంతో బీజేపీతో చేరడం కంటే సొంతంగా రాజకీయం చూసుకోవాలన్న రెండవ ఆలోచన కూడా విజయసాయిరెడ్డి చేస్తున్నారు అని అంటున్నారు. అంటే సొంతంగా పార్టీ పెట్టి దానిని ఏపీలో విస్తరించాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఈ మధ్యనే విజయసాయిరెడ్డి శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చినపుడు కొత్త పార్టీ అవసరం అయితే తానే స్థాపిస్తాను అని కూడా సంచలన ప్రకటన చేశారు. ఇపుడు అందులో భాగంగనే ఆయన జనంలోకి వెళ్తున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే విజయసాయిరెడ్డి పాదయాత్ర ఈ ఏడాది జూన్ లో స్టార్ట్ అవుతుంది అని అంటున్నారు. ఈ పాదయాత్ర ద్వారా ఆయన ప్రజలతో మమేకం అయి ఏపీ ప్రజల ఆలోచనలు రాష్ట్రంలో కొత్త పార్టీకి ఉండే అవకాశాలు రాజకీయ శూన్యత ఏ మేరకు ఉంది అన్నది కూడా అంచనా వేసుకుంటారు అని చెబుతున్నారు. అంతే కాదు జనసేన మాదిరిగా తన పార్టీని బీజేపీకి సన్నిహితంగా మార్చే ఆలోచనలో కూడా ఆయన ఉన్నారని చెబుతున్నారు. వైసీపీ అధినేత జగన్ పాదయాత్రను 2027 మధ్యలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆయనే స్వయంగా ప్రకటించారు. అయితే ఇపుడు జరుగుతున్న ప్రచారం బట్టి చూస్తే జగన్ కంటే ఏడాది ముందే విజయసాయిరెడ్డి జనంలోకి వెళ్తారు అని అంటున్నారు. అలా విజయసాయిరెడ్డి పాదయాత్ర సాగబోతోంది అని అంటున్నారు. మరి విజయసాయిరెడ్డి పాదయాత్ర గురించి వస్తున్న వార్తలు కానీ జరుగుతున్న ప్రచారం కానీ వాస్తవ రూపం దాల్చితే ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టే అవకాశాలు అయితే ఉంటాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## అఖిల భారత బాల్ బాడ్మింటన్‌కు ఎంపికైన తిరువూరు విద్యార్థిని కె. రమ్య



తిరువూరు, జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తిరువూరులో బి. యస్.సి (జువాలజీ) చదువుతున్న కె. రమ్య క్రీడా రంగంలో తన ప్రతిభను మరోసారి నిరూపించింది. అంతర్గత కళాశాలల బాల్ బాడ్మింటన్ టోర్నీ మరియు ట్రైల్స్‌లో కృష్ణ విశ్వవిద్యాలయ బాడ్మింటన్ జట్టు తరఫున పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచిన రమ్య, అఖిల భారత బాల్ బాడ్మింటన్ టోర్నీలో పాల్గొనేందుకు అర్హత సాధించింది. వచ్చే నెల ఫిబ్రవరి 11 నుంచి 15 వరకు తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లోని అన్నా విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న అఖిల భారత బాల్ బాడ్మింటన్ టోర్నీలో ఆమె కృష్ణ విశ్వవిద్యాలయ జట్టు తరఫున పాల్గొననుంది. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కుందూరు నాగరాజు గారి శిక్షణలో తన క్రీడా నైపుణ్యాలను మెరుగుపర్చుకున్న కె. రమ్య ఈ ఘనత సాధించిందని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ అబూ బకర్ రమ్యను మెడల్, సర్టిఫికేట్ అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ డి. రఘురాం ప్రసాద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది రమ్యను అభినందిస్తూ, అఖిల భారత స్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అభ్యాసం విజయ రహస్యం



సంస్కారం అమూల్యము
సంపదల కన్నా
సహకారం మంచిది
అన్నింటిలో మిన్న
భూషణమే వినయము
నాశనమే గర్వము
ఏది కావాలో!
నీదే తుది నిర్ణయము
మంచితనం ముత్యము
కాపాడును సత్యము
రెండూ ఉంటేనే
జీవితాన గౌరవము
ఉండాలి ఆశయము
చేయాలి అభ్యాసము
ఇక అన్నీ సాధ్యము
చేకూరును విజయము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు, సెల్:9966414580

## జిల్లాలో ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా రాణించాలన్నదే కేశినేని ఫౌండేషన్ ధ్యేయం - ఎంపీ కేశినేని శివనాథ్

*ఎస్.హెచ్.జి మహిళల స్వయం ఉపాధికి ఎంపీ కేశినేని శివనాథ్ తోడ్పాటు - ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్*




ఇబ్రహీంపట్నం,జనవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి):ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కేశినేని ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. అందుకోసమే గత కొంత కాలంగా కేశినేని ఫౌండేషన్ మరియు ఎన్.ఐ.ఆర్ .డి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్.హెచ్.జి మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా అందిస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉపయోగించుకుని ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా రాణించాలన్నదే కేశినేని ఫౌండేషన్ ధ్యేయమని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ సారధ్యంలో కేశినేని ఫౌండేషన్ మరియు ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి ప్రధాన కార్యాలయంలో జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఐదు రోజులు పాటు జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ , హెర్బల్ ప్రొడక్ట్స్ తయారీ విధానం పై శిక్షణ పొందెందుకు ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 50 మంది ఎస్.హెచ్.జి మహిళలతో ఒక ప్రత్యేక బస్సు మంగళవారం ఇబ్రహీం పట్నం రింగ్ సెంటర్ బయలుదేరింది. వీరికి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎస్.హెచ్.జి మహిళల జీవనోపాధి మెరుగుపర్చుకునేందుకు వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. మహిళలు తల్చుకుంటే ఏమైనా సాధించగలరని, ముఖ్యంగా పొదుపు చేయటం తెలిసిన ఎస్.హెచ్.జి మహిళలు మరింత శక్తివంతులన్నారు. పొదుపు చేయటంలో విజయం సాధించిన మహిళలు, స్వయం ఉపాధి రంగంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎస్.హెచ్.జి అంటే కేవలం సేవింగ్స్ మాత్రమే కాదు...స్వయం సమృద్ధి వైపు అడుగులు వేయటమన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇటువంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో దోహదపడతాయన్నారు. జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ , హెర్బల్ ప్రొడక్ట్స్ వంటి ఉపాధి అవకాశాలు గ్రామీణ మహిళలకు స్థిరమైన ఆదాయ మార్గంగా మారుతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎన్.ఐ.ఆర్.డి తో కేశినేని ఫౌండేషన్ ఎమ్.వో.యూ చేసుకోవటం చాలా గొప్ప విషయమంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాల కోటేశ్వరరావు , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల గాంధీ, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి రూరల్ కో-ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృ మరణాల నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి-జిల్లా కలెక్టర్





మచిలీపట్నం జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వైద్యాధికారులతో సమావేశమై ప్రసూతి మరణాలపై సమీక్షించారు. ఈ క్రమంలో ఆయన జిల్లాకు సంబంధించిన రెండు ప్రసూతి మరణాల కేసులను విచారించి, వారి మరణానికి గల కారణాలను వారికి చికిత్స చేసిన వైద్యులను, ఘటనా వివరాలను బాధితుల బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య, సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ఐసిడిఎస్) శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ మాతృత్వ మరణాల నివారణకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా హైరిస్క్ ప్రెగ్నెంట్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రాణనష్టం జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిష్కరించలేని సమస్య తలెత్తినప్పుడు వెంటనే వారికి తెలియజేయాలని, తద్వారా సమయం వృధా కాకుండా మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుందన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వారి పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నప్పటికీ సమయానికి అవసరమైన వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడుతున్నది లేనిది ఆరా తీయాలన్నారు. వారు తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రత్యేక జీవనశైలి విధానంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల విషయంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు. సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ యుగంధర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కారెడ్ల సుశీల, పలువురు వైద్యులు, ఐసిడిఎస్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి గేట్‌వేగా కొండపల్లి

**● కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి ● ఎంపీ కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ● పర్యాటక, పురావస్తు, అటవీ శాఖ అధికారులతో ● కొండపల్లి ఖిల్లా, మూలపాడు నగరవనం, పవిత్ర సంగమం ప్రాంతాలు పరిశీలన ఎంపీ ఎమ్మెల్యే**







ఇబ్రహీంపట్నం, జనవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి): నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అతి సమీపంలో ఉన్న కొండపల్లి, ఇబ్రహీంపట్నం ఏరియాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేసున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడులో అటవీశాఖ నగరవనాన్ని, పురావస్తు శాఖ పరిధిలోని కొండపల్లి ఖిల్లాను, ఇబ్రహీంపట్నంలో కృష్ణా గోదావరి నదుల కలయిక అయిన పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, పర్యాటక, అటవీ, పురావస్తు శాఖల అధికారులతో కలసి మంగళవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు, ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొండపల్లి ఖిల్లా అభివృద్ధి కోసం రూ.100 కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం ఆ నిధులను పట్టించుకోకుండా కోటను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలోనే అత్యంత పురాతనమైన, విశాలమైన కోట కొండపల్లి ఖిల్లా అని, దీనికి పూర్వ వైభవం తేవడం ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బైపాస్ వరకు, అమరావతిని కలిపే ఐకానిక్ వంతెన అందుబాటులోకి వస్తే, రాజధాని నుంచి పర్యాటకుల తాకిడి విపరీతంగా పెరుగుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ విశ్లేషించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మూలపాడు సమీపంలోని 300 హెక్టార్ల అటవీ భూమిలో జూ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణ, గోదావరి నదులు సంగమించే ఇబ్రహీంపట్నంలోని ఫెర్రి ఎగువ ప్రాంతమైన 'పవిత్ర సంగమం'ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి కోటపై హైదరాబాద్ గోల్కొండ తరహాలో లేజర్ షో 3డి ప్రొజెక్షన్ మ్యాపింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం వద్ద గతంలో నిలిపివేసిన కృష్ణా హారతిని పునరుద్ధరిస్తామని, బోటింగ్ పాయింట్‌ను ఆధునీకరిస్తామని చెప్పారు. ఈ ప్రాంతాల అభివృద్ధిని cవిజన్ 2047c డాక్యుమెంట్‌లో చేర్చామని, దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. తెలుగునాట పేరొందిన చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో కొండపల్లి కోట ముందువరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాల కోటేశ్వరరావు , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల గాంధీ, ప్రభుత్వాధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ భారీసభ

**చేజర్ల జనవరి 27 (వార్తాప్రభ)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేజర్ల మండలంలోని 26 గ్రామ పంచాయతీల నందు 01-04- 2024 నుండి 31-03-2025 వరకు జరిగిన పనులకు సంబంధించి 18 విడత సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు చేజర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ 18వ విడత సామాజిక తనిఖీ 21-11-2025 నుండి 09-01-2026 వరకు మండలం మరియు గ్రామాల్లో నిర్వహించడం జరుగిందని తెలిపారు. తదుపరి 28-01-2026 బుధవారం చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ వారి నివేదికలను బహిరంగ సభలో పూర్తిగా తెలియపరుస్తామని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు అందరూ హాజరవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో పశుసంవర్ధక శాఖ శిబిరం

**- పాల్గొన్న నాగేశ్వరరెడ్డి,వేణుగోపాలరెడ్డి...**



**రెడ్డిగూడెం జనవరి 27(వార్తాప్రభ ప్రతినిధి )**రెడ్డిగూడెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరం పశుపోషకులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ శిబిరంలో రైతుల మిత్రుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాల రెడ్డి పాల్గొని, రైతులు--పశు పోషకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని అన్నారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే రైతు ఆర్థికంగా బలపడతాడన్న దృష్టితో, రాష్ట్రవ్యాప్తంగా పశువుల కోసం అనేక వినూత్న పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. పశువులకు ఉచిత వైద్య పరీక్షలు, టీకాలు, ఆరోగ్య సలహాలు, మందుల పంపిణీ వంటి సేవలను ప్రభుత్వం నిరంతరం అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల వల్ల పశువుల వ్యాధులు నియంత్రణలోకి వస్తున్నాయని, పాలు--పాల ఉత్పత్తి పెరుగుతోందని చెప్పారు. అలాగే, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో పశుసంవర్ధక శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తోందని, గ్రామీణ ప్రాంతాల వరకు పశువైద్య సేవలు చేరుతున్నాయని తెలిపారు. పశుపోషకులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ పథకాల ఫలాలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ శిబిరం ద్వారా రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్న నమ్మకం మరింత బలపడిందని, పశుపోషకులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని నాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. పశు ఆరోగ్య శిబిరంలో గ్రామ పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వ సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీగా పిళ్ళా శ్రీనివాస్ నియామకం



**విజయవాడ పశ్చిమ జనవరి 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీగా విజయవాడ కు చెందిన ప్రముఖ న్యాయవాది పిళ్ళా శ్రీనివాసరావు (పి.సి) నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడిగా మంచి గుర్తింపు పొందిన శ్రీనివాసరావు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కోశాధికారిగా సేవలందిస్తున్నారు. కాగా తన నియామకం పట్ల తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షురాలు గద్దె అనురాధ తదితరులకు పిళ్ళా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## కుటుంబ సమేతంగా మాజీ సియం వైయస్ జగన్ ను కలిసిన మాజీ మంత్రి వెలంపల్లి



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తాడేపల్లిలోని మాజీ సియం వైయస్ జగన్ నివాసం లో మంగళవారం మాజీ మంత్రి పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు తన కుటుంబ సభ్యులతో కలిసి మాజీ సియం వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# విద్యార్థి దశ నుంచి క్రీడలకు ఒక గంట టైమ్ అలవాటు చేసుకోవాలి.

## గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

**గన్నవరం, జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రస్తుత జీవన విధానంలో ప్రతి విద్యార్థి తనకు నచ్చిన క్రీడలను ఎంచుకొని ప్రతి రోజు ఒక గంట టైమ్ కేటాయించితే ఆరోగ్యం బాగుంటుందనీ ,అలవాటు చేసుకోవాలని ఈ రోజు విరపనేనిగూడెం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు గుండ్రెడ్డి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన యన్వర్సి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు.విద్యార్థి దశలోనే ఆటలు, పరుగు, వాలీబాల్, డాన్స్,కళారూపాలు పిల్లలో దాగిఉన్న సహజ నైపుణ్యాలను ఇటువంటి సందర్భాలలో వెలికి తీసి వారిలో సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తుందని అని ఆమె అన్నారు.అలాగే ప్రస్తుతం మనం పండించిన పంటలో కల్తీ ఎరువులు,పురుగు మందులు, వాడటం వలన మనం తీసుకునే ఆహారంలో అనేక జబ్బులు వస్తున్నాయి ఒకప్పుడు మనం త్రాగే మంచి



నీరునుచెరువులలో,బావులలో నీటిని త్రాగెవారం ఏ జబ్బు చేసేది కాదు నేడు పిల్టర్ వాటర్ డబ్బులతో కొనుగోలు చేసి త్రాగుతున్నామన్నారు.గతంలో మన పెద్దలు తీసుకునే ఆహారం దంపుడు బియ్యంతో ఇంటి ముందు పాడి పశువులు పెంచి వాటిద్వారా స్వచ్ఛమైన పెరుగు నెయ్యితో కడుపునిండా తినే వారు ఏ జబ్బులు వచ్చేవి కావు బలంగా ఉండే వారు ఆనాడు వ్యవసాయంలో పశువుల ఎరువుమాత్రమే వాడే వారనీ, అప్పుడు ఏ జబ్బు చేసేది కాదు.నేడు 20 సంవత్సరాలు వచ్చిన వారికి షుగరు ఇతర జబ్బులు వస్తున్నాయన్నారు. అందు వలన మన శరీరంలో కావలసిన క్యాలరీలు కొరకు తప్పని సరిగా ఏదో ఒక క్రీడాను నడక, పరుగు,ఇతర ఏ వ్యాయామం అయినా సరే తప్పకుండా చేయాలన్నారు.అందువలన విద్యార్థి దశ నుండి ఏదో ఒక క్రీడాను అలవాటు చేసుకోవాలని ఆమే విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి ,సిహెచ్ రాధా ఎస్సీ ఇంగ్లీష్ బీ బాల శేఖర్ ఎస్సీ ఇంగ్లీష్ సిహెచ్ బాలకృష్ణ పిడి డి ప్రసాదరావు సిహెచ్ దుర్గాప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఎస్ఎంసి సభ్యులు ఎస్ఎంసి సభ్యులు బి జ్యోతి పార్వతి ఈరోజు పాఠశాల యాన్యువల్ డే ప్రోగ్రాం లో పాల్గొన్నారు.

## చారిత్రాత్మక అడుగు వేసి మూడేళ్లు




**ఇబ్రహీంపట్నం,జనవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి):**నాటి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ యువ గళం పేరుతో పాదయాత్ర ప్రారంభించి మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద టిడిపి నాయకులు ఎం ఏ హైదర్, గరికపాటి శివ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు అక్కల రామ్మోహన్రావు (గాంధీ), బిజెపి నాయకులు నూతలపాటి బాలకోటేశ్వరావు (బాల), జంపాల సీతారామయ్య పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు చారిత్రాత్మక నిర్ణయంతో యువనేత నారా లోకేష్ వినాశక పాలన ముగింపుకు మొదటి అడుగు? వేశారని తెలిపారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని సంక్షేమం అభివృద్ధి దిశగా నేడు అడుగులు వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పార్ధసారధిపై విమర్శలు హేయం పేర్ని నానిపై బీఎస్సార్ ఆగ్రహం.

పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలి.బూరుబోయిన శ్రీనివాసరావు



**మండవల్లి జనవరి 27 (వార్తా ప్రభ)** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాసరావు (బీఎస్సార్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్ని నానిపై ఘాటుగా స్పందించారు.ఇటీవల చాట్రాయి మండలంలో జరిగిన ఓ సభలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రజలకు కనపడకుండా మెరుపు పర్యటనలు చేస్తున్నారని పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు పూర్తిగా హేయమైనవని బీఎస్సార్ విమర్శించారు. ప్రజా క్షేత్రంలో మంత్రి పార్థసారథికి మంచి పేరు ఉందని, ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయనపై ఎలాంటి అవినీతి మచ్చలు లేవని గుర్తు చేశారు.అలాంటి వ్యక్తిపై అవాకులు, చవాకులు పేల్చడం సహించేది లేదని హెచ్చరించారు. ఇదే విధంగా బీసీ వర్గానికి చెందిన మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్?లపై నోటికొచ్చినట్లు ఆరోపణలు చేయడం తగదని అన్నారు. అలాగే పట్టాదార్ పాస్ పుస్తకాల జారీపై కూటమి ప్రభుత్వంపై పేర్ని నాని చేసిన విమర్శలను కూడా బీఎస్సార్ తీవ్రంగా ఖండించారు.రాజకీయంగా ప్రజలు తిరస్కరించడంతో పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి కమెడియన్?లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీసీల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు.ఇప్పటికైనా పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే బీసీ సంఘాలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాయని బూరుబోయిన శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో కేంద్ర మంత్రి



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మను కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే మంగళవారం దర్శిం చుకున్నారు.విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే : కేంద్ర కార్మిక, ఉపాధి, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే మంగళవారం విజయవాడలోని ప్రసిద్ధ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని సందర్శించారు.ఆలయానికి చేరుకున్న కేంద్ర మంత్రికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనార్థం కొండపైకి చేరుకున్న మంత్రి, దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెతో పాటు స్థానిక బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆమెకు వేదాశీర్వచనం పలికి, అమ్మవారి ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.

## గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయుటకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 24,133 గృహాలు నిర్మించాల్సి ఉండగా ఇప్పటివరకు 121 గృహాలు మాత్రమే పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగిలిన గృహాలలో 719 గృహాలు బిబిఎల్ దశలో, 2770 గృహాలు బి ఎల్ దశలో, 119 గృహాలు ఆర్ సి దశలో ఉన్నాయన్నారు. ఈనెల 8 వ తేదీన సమీక్షించినప్పటి నుండి ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పైకప్పు దశ నుండి రూఫ్ క్యాస్ట్ దశ వరకు కేవలం 30ఇళ్లు మాత్రమే వచ్చాయన్నారు. ఆర్సీ నుండి కేవలం 18 గృహాలు మాత్రమే పూర్తి స్థాయికి వచ్చాయన్నారు.కృత్తివెన్ను, నందివాడ, గుడివాడ, ఉయ్యూరు తదితర మండలాల్లో ఎలాంటి పురోగతి సాధించలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి గృహ నిర్మాణం పురోగతిపై పదేపదే సమీక్షిస్తున్నారని, ఉగాది నాటికి అన్ని గృహాలు పూర్తి చేయాలని ఆదేశించారన్నారు. గృహాల నిర్మాణంలో ఆలస్యం చేస్తే ఆ పథకం ముగిసిపోతుందని హెచ్చరించారు. గృహ నిర్మాణంలో ఎంపీడీవోలు గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమన్వయం చేసుకొని నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు. పెడన మండలంలో తక్కువ దశలో ఉన్న ఇంటికి ఎక్కువ దశలో ఉన్నట్లుగా చూపి బిల్లు చెల్లింపు చేయడం సరైనది కాదని హెచ్చరిస్తూ అందులకు బాధ్యులైన వారికి వెంటనే షో కాస్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా అధికంగా చెల్లించిన మొత్తాన్ని తిరిగి రాబట్టాలని స్పష్టం చేశారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో కార్యదర్శులను వినియోగించి చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం జిల్లాలో కేవలం 10 శాతం పూర్తి అయిందని, ప్రత్యేక శ్రద్ధ వహించి సర్వేని మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ వెంకటరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సోమశేఖర్, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయకర్త రవికాంత్, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్, డిఈఓ సుబ్బారావు, వయోజన విద్య డిడి బేగ్, పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డి ఎల్ డి వో లు పద్మ, రాజేషు, సునీత శర్మ, పలువురు ఎంపీడీవోలు గృహ నిర్మాణ సంస్థ డిఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

## బాలికలకు స్వీయ రక్షణ లో శిక్షణ అవసరం ఎంతైనా ఉంది



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రస్తుతం మన చుట్టూ ఉన్న పరిస్థితిని బట్టి బాలికలు స్వీయ రక్షణ విషయంలో శిక్షణ పొంది ఉండటం ఎంతైనా అవసరమని జి ఎన్ ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వి రవికుమార్ అన్నారు సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ పతాక వందన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించి ఈ పాఠశాల విద్యార్థులు అధికారుల ప్రశంసలు మరియు జ్ఞాపికలను అందుకున్న సందర్భముగా పాఠశాలలో ఆ విద్యార్థులను మరియు వారికి నేర్పించినటువంటి శిక్షకులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. బాలికల స్వీయ రక్షణ విషయంలో రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర శిక్ష విభాగం విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని ఉన్నత పాఠశాలల్లో బాలికలకు స్వీయ రక్షణ పై సంబంధిత సంబంధిత శిక్షకుల ద్వారా గత రెండు నెలలుగా శిక్షణ జరుగుతూ ఉంది. ఎన్టీఆర్ జిల్లా నుండి ఈ శిక్షణలో ఉత్తమంగా ప్రదర్శించినటువంటి శిక్షణ పొందినటువంటి ఈ పాఠశాల విద్యార్థులను సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో స్వీయ రక్షణ ప్రదర్శన అత్యద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇంకా మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ ద్వారా ఆత్మ రక్షణ కాక ఏకాగ్రత ఆరోగ్య రక్షణ వంటి విషయాల్లో కూడా ఉపయోగపడతాయని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా స్వీయ రక్షణ ఇంచార్జ్ రూపస్ పాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కొద్ది రోజుల శిక్షణతోనే ఈ పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రదర్శన చేసి అధికారుల ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. మరో శిక్షకులు కనకరాజు మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు ఇతర విద్యార్థులకు అన్న చాలా చక్కటి క్రమశిక్షణతో నేర్చుకున్నారని అందువల్లనే ఈ విజయం సాధించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షకుల నిద్దరిని పాఠశాల సిబ్బంది సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వసంత లక్ష్మి నాగలక్ష్మి ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషతో మనో వికాసం

**విజయవాడ పశ్చిమ జనవరి 27:(వార్తా ప్రభ ప్రతినిధి)**మనసులోని భావాలను సంపూర్ణంగా వ్యక్తీకరించడానికి మాతృభాష కన్నా గొప్ప సాధనం ఉండదని, మాతృభాష ద్వారా మనోవికాసం సాధ్యమవుతుందని ప్రముఖ సాహితీవేత్త, బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జి.బి. ఆనంద్ కుమార్ అన్నారు. కెబిఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యాన మంగళవారం 'భాషా నైపుణ్యాలు -- మాతృభాషా వినియోగం' అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ ఉచ్చారణ ద్వారా వ్యక్తుల్ని ప్రభావితం చేయటం సాధ్యమవుతుందన్నారు. ఇతరులు చెప్పే విషయాల్ని శ్రద్ధగా సంపూర్ణంగా విన్న తర్వాత మాత్రమే స్పందించాలని, అప్పుడే మన అభిప్రాయాల్ని సాధికారికంగా వ్యక్తీకరించడం వీలవుతుందన్నారు. మాతృభాష పై పట్టు సాధించితే, ఇతర భాషల అధ్యయనం తేలిక అవుతుందన్నారు. విషయావగాహన, వ్యక్తీకరణ, లేఖనం వంటి నైపుణ్యాలను విద్యార్థులను తప్పనిసరిగా సాధన చేయాలన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.నాగరాజు మాట్లాడుతూ పాఠ్యపుస్తక అధ్యయనానికి మాత్రమే విద్యార్థులు పరిమితం కాకూడదన్నారు. భాష కేవలం మార్కుల కోసం కాదనే విషయాన్ని విద్యార్థులు అవగాహన



చేసుకుని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే సాధనంగా భాషను అధ్యయనం చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ అతిథిని సత్కరించారు. తెలుగు అధ్యాపకులు పవన్ కుమార్ రెడ్డి, ప్రఖ్య నాగరేఖ తదిరులు పాల్గొన్నారు.

## చెన్నైలోని ఐఐటి ని సందర్శించిన శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్




**చెన్నై,** ఈరోజు చెన్నైలోని ఐఐటి డైరెక్టర్ ఠ వైస్? చాన్సలర్ మరియు డీన్స్?ను శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్, రాజ్యసభ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డ్రోన్స్ మరియు సెమీకండక్టర్ ప్రాజెక్టుల అభివృద్ధి, పరిశోధన అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఐఐటి ప్రాంగణంలోని డ్రోన్స్ ఇన్క్యుబేషన్ సెంటర్ను సందర్శించి, అక్కడ జరుగుతున్న ఆవిష్కరణలు మరియు సాంకేతిక పురోగతిని పరిశీలించారు.

## వంగ మధుసూదన్ రెడ్డి అకాల మరణం పట్ల ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తీవ్ర సంతాపం



**ఎల్బీనగర్/ వార్తాప్రభ( జనవరి 27):**బీజేపీ సీనియర్ నాయకులు, చంపాపేట్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధా కరమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్?రెడ్డి రంగారెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన వంగ మధుసూదన్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వంగ మధుసూదన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం, మనోబలాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పేర్ని నాని పై ఫిర్యాదు.



**మచిలీపట్నం జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై పేర్ని నాని వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను విఘాతం కలిగించడమే లక్ష్యంగా పేర్ని నాని వ్యాఖ్యలు ఉంటున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. అల్లర్లు జరిగితే దాన్ని సింపతీగా మలుచుకునే ప్రయత్నాల్లోనే భాగంగా పేర్ని నాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో పేర్ని నాని పై మచిలీపట్నం ఇనుకుదురుపేట పోలీస్ స్టేషన్లో మంగళవారం కూటమి నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ తిరుపతి లడ్డూ కల్తీ జరగలేదని చెబుతున్న పేర్ని నానికి నిరూపించే దమ్ము ఉందా..? అని ప్రశ్నించారు.

## సామాజిక సేవకునికి సన్మానం



**రెడ్డిగూడెం,జనవరి27,(వార్తాప్రభ ప్రతినిధి) :** రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు, విద్యావేత్త ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు చాట్ల విజయకుమార్ ను ఎంపివిఎస్ఎస్ సంస్థ వారు దుశ్శాలువా, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఎంపివిఎస్ఎస్ కార్యవర్గ సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఘన సన్మానం జరిగింది. రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రత్తిపాటి ధనరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపివిఎస్ఎస్ నాయకులు ఎన్ సూరిరాజు మాట్లాడుతూ ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చాట్ల విజయకుమార్ చిన్న వయసు నుంచి తనకు తెలుసునని, ఇప్పుడు తాను చేస్తున్న సేవలను గత ఎనిమిది సంవత్సరాలుగా గమనిస్తున్నామని అన్నారు. పేద విద్యార్థులకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు తాను చేస్తున్న నిర్విరామ కార్యక్రమాలను, నిజాయితీ, నిబద్ధతను తాము గమనించి ఈ సన్మానానికి అర్హత కలిగిన వ్యక్తిగా గుర్తించి ఈ సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. కుమార్ కోచింగ్ అధినేత కుమార్ మాట్లాడుతూ విజయకుమార్ ఆర్థిక నేపథ్యం ఎలా ఉన్నప్పటికీ తన ఆలోచన, ఆచరణ ఎంతో ఉన్నతంగా ఉందని, దానిని కొనసాగించాలని సూచించారు. అందుకు తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపివిఎస్ఎస్ సంఘం ప్రధాన కార్యదర్శి కట్టా రవిబాబు , కోశాధికారి చింతిరాల లక్ష్మయ్య , కార్యవర్గ సభ్యులు చక్రవర్తి గారు, ఆదాము , సగ్గుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు పై కాలుష్య నియంత్రణ మండలి కొరడా

ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాల మేరకు కదిలిన యంత్రాంగం

**గన్నవరం, జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాలుష్యాన్ని వెదజల్లుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న రైస్ మిల్లు పై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కొరడా ఝుళిపించింది. కాలుష్యానికి కారణం అవుతున్న బాయిలర్లను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే విజయవాడ రూరల్ మండలం పి. నైనవరం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ రైస్ మిల్లు తీవ్ర కాలుష్యాన్ని వెదజల్లుతుందని దీని ఫలితంగా అనారోగ్యం బారిన పడుతున్నామని కాలుష్యాన్ని నివారించాలని కోరుతూ స్థానికులు కాలుష్య నియంత్రణ మండలికి గత కొంతకాలంగా ఫిర్యాదు చేస్తున్నారు. ఇదే సమస్యపై ఇటీవల గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ సంబంధిత సమస్యపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులను మౌఖికంగా ఆదేశించటంతోపాటు, అధికారికంగా లేఖ రాశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన పొల్యూషన్ బోర్డు ఈనెల 23 వతేది ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లుకు చేరుకుని తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా రైస్ మిల్ నుంచి ఊకతోపాటు దుమ్ము పరిసరాల్లో వ్యాపించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు విచారణ అధికారులు గుర్తించారు. ఈ మిల్లులో రోజుకి 7 టన్నుల వడ్లను మాత్రమే మిల్లింగ్ చేసేందుకు అనుమతి ఉండగా పరిమితికి మించి ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా ఏ విధమైన అనుమతులు లేకుండా రోజుకి మూడు టన్నుల పరిమితి గల బాయిలర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నట్లు విచారణ అధికారులు గుర్తించి పొల్యూషన్ బోర్డుకు నివేదిక సమర్పించారు. అనుమతులు ఉల్లంగించినట్లు నిర్ధారణ కావడంతో నిబంధనలు ఉల్లంఘించిన రైస్ మిల్లు పై పొల్యూషన్ బోర్డు చర్యలకు సిద్ధమైంది. తక్షణమే అనుమతులేని బాయిలర్లను మూసివేయాలని ఆదేశించడంతోపాటు పరిమితికి మించి ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే జల కాలుష్య నియంత్రణ చట్టం ప్రకారం మిల్లును సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## చేజర్ల మడపల్లి లో పొలం పిలుస్తుంది



**చేజర్ల జనవరి 27 (వార్తాప్రభ)** మండలంలోని చేజెర్ల మరియు మడపల్లి రైతు సేవా కేంద్రం నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ చాంపియన్ ఫార్మర్ రైతుల వరి పొలాలను పరిశీలించడం జరిగింది.వారి పొలాలలో జింకు లోపాలను గుర్తించడం జరిగినది.జింకు స్ప్రే చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా రైతులు అందరూ ఏపీఎఫ్ఆర్ పోర్టల్ రిజిస్టర్ కానీ వాళ్ళ పేర్లు రైతు సేవ కేంద్రం వారిగా వచ్చి ఉన్నాయి.వాళ్ళు వెంటనే ఆ రైతు సేవ కేంద్రం లో ఏపీఎఫ్ ఆర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అలానే ప్రతి రైతు సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది.ఈకార్యక్రమంలో వివిఎలు మేఘన చెంచయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రతిరోజూ మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవాలి

**తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా**






**హైదరాబాద్ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జీవితంలో ప్రతిరోజు కొత్తగా ప్రారంభమవుతుంది కాబట్టి ప్రతిరోజూ మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ అన్నారు. కొత్త దృక్పథంతో ముందుకు సాగితే విజయం ఖచ్చితంగా ఉంటుందన్నారు. మంగళవారం అగర్వాల్ సమాజ్ బాంకెట్ హాల్ నిర్వహించిన వ్యాపారంపై ఉపన్యాసంలో ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ సోను శర్మ మాట్లాడుతూ ఒకరి వ్యాపారం, పనిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. జీవితంలో స్తబ్దత ఉంటుంది, కాలం గడిచిపోతుంది. జీవితంలో మీరు చేసిన దానితోనే ఆగకండి. ఒక వ్యక్తికి కూడా సామర్థ్యం ఉంటుంది. తనను తాను కంఫర్ట్ జోన్?లో ఉంచుకోవడం వల్ల జీవితంలో స్తబ్దత ఉంటుంది. మంచి పని ఇంకా చేయవలసి ఉందనే ఆలోచనతో జీవితంలో ముందుకు సాగండి. ఈ ఆలోచన మిమ్మల్ని జీవితంలో ముందుకు తీసుకెళుతుంది. ప్రతిరోజూ జీవితంలో కొత్త ప్రారంభం సున్నా నుండి ప్రారంభమవుతుంది. జీవితంలో విజయం సాధించడానికి మూడు ముఖ్యమైన విషయాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఇది మిమ్మల్ని మీ కంఫర్ట్ జోన్?లో ఉంచుతుంది. మీరు కంఫర్ట్ జోన్?ను మరియు జీవితంలో సోమరితనం వైపు మొగ్గు చూపకుండా ఉంటే, మీరు చాలా సాధించవచ్చు. గత విజయాలు మరియు వైఫల్యాలను తుడిచివేయడం ద్వారా మీ జీవితంలో కొత్తగా ఏదైనా రాయడానికి ప్రయత్నించండి. చాలా మంది "రెండు సంవత్సరాల క్రితం ఇలాగే ఉండేది, కానీ నేను ఈ రోజు బాగా చేశాను" అని అనుకుంటారు. ఈ విధంగా ఆలోచిస్తే, వారు మరింత పురోగతికి తలుపులు మూసుకుంటారు. ఈ ఆలోచనే మనల్ని జీవితంలో సోమరిగా చేస్తుంది. ఒక వ్యక్తి గత విజయాల ఆధారంగా కాకుండా, వారి ప్రస్తుత పని ప్రకారం విలువ ఇవ్వాలన్నారు.ప్రస్తుతం ఛానెళ్లలో ప్రైమ్-టైమ్ ప్రకటనలు చాలా ఖరీదైనవని, అయితే ఉదయం ప్రకటనలు చాలా చౌకగా ఉన్నాయని, ఎందుకంటే ఛానెల్ యజమానులు సమయం విలువను అర్థం చేసుకుంటారని సోను శర్మ అన్నారు. వారు సరైన సమయానికి అనుగుణంగా వసూలు చేస్తారు. జీవితంలో వీలైనంత ఎక్కువ వసూలు చేయడం ఈ సమయంలో అవసరం. పోటీ పడేటప్పుడు నిద్రపోకూడదు, మెలకువగా ఉండి ముందుకు సాగాలని సోను శర్మ అన్నారు. సోమరితనం ఒకరిని వెనుకే వదిలివేస్తుంది. సమయాన్ని సద్వినియోగం చేసుకోలేకపోవడం భవిష్యత్తులో నష్టాలకు దారి తీస్తుందని వివరించారు.స్థాయి భిన్నంగా ఉంటుంది. కాబట్టి, కాలానికి అనుగుణంగా మీ జ్ఞానాన్ని నవీకరించుకోవడం, జీవితంలో ముందుకు సాగడం చాలా అవసరం. తమను తాము నవీకరించుకునే వారు ముందున్నారు. కాబట్టి, ప్రస్తుత క్షణం యొక్క విలువను ఆలోచించి అర్థం చేసుకోవడం ద్వారా ముందుకు సాగండి, అప్పుడు విజయం ఖచ్చితంగా ఉంటుంది. వదులుకోవద్దు మరియు వదులుకోవద్దు. జీవితం ఉన్నంత వరకు, పోటీ కొనసాగాలి.ప్రాజెక్ట్ కన్సల్టెంట్ మనీష్ అగర్వాల్, బాంక్వెట్ హాల్ అధ్యక్షుడు నవీన్ అగర్వాల్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ బాంకెట్ హాల్ తెలంగాణ అగర్వాల్ సమాజ్?లో ఒక యూనిట్ అని, దీనిలో వివాహ ఖర్చులను భరించలేని నిరుపేద కుటుంబాల కుమార్తెల వివాహాలు ఏర్పాటు చేయబడతాయని ఆయన అన్నారు. బాంకెట్ హాల్ చాలా మంది బాలికల వివాహాలను ఏర్పాటు చేసింది. దీని కోసం, సమాజంలోని దాతలు మద్దతు అందించడం ద్వారా గొప్ప పని చేస్తున్నారు. బలమైన నిర్వహణ ఏర్పాట్లు, భారీ ప్రజా ఉత్సాహాన్ని దృష్టిలో ఉంచుకుని సోను శర్మ నిర్వహించిన ఈ ప్రేరణాత్మక సెషన్ నిర్వహించబడింది. ఈ ప్రపంచ స్థాయి ప్రేరణాత్మక సెమినార్ ప్రత్యేకమైనది, దీని నుండి ఒకరు ఏదో ఒకటి నేర్చుకుని జీవితంలో ముందుకు సాగవచ్చు. ఈ కార్యక్రమాన్ని బాంక్వెట్ హాల్ ఉపాధ్యక్షుడు సూర్య కమల్ గుప్తా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాంక్వెట్ హాల్ ఉపాధ్యక్షుడు నవీన్ అగర్వాల్, సూర్య కమల్ గుప్తా, కోశాధికారి రాజేంద్ర జలన్, కార్యదర్శి ఆశిష్ దోచానియా, రాకేష్ జలన్, అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, మంత్రివికాస్ కేశన్, ట్రెజరర్ అచల్ గుప్తా, అంజని కుమార్ అగర్వాల్, మరియు పదవీ విరమణ అధ్యక్షుడు మనీష్ అగర్వాల్ మోటివేషనల్ స్పీకర్ సోను శర్మను సత్కరించారు. అగర్వాల్ కమ్యూనిటీలోని వివిధ శాఖల అధికారులు, అగర్వాల్ సోదరులు, యువత హాజరయ్యారు.కార్యక్రమంలో బాంక్వెట్ హాల్ అధ్యక్షుడు నవీన్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు సూర్యక్రమ్ గుప్తా, మంత్రి ఆశిష్ దోచానియా, సహ మంత్రి దినేష్ అగర్వాల్, కోశాధికారి రాజేంద్ర కుమార్ అగర్వాల్, పదవీకాలం ముగిసిన అధ్యక్షుడు రాకేష్ జలన్, నితిన్ అగర్వాల్, రితేష్ అగర్వాల్, ప్రేమ్ అగర్వాల్, అమిత్ అగర్వాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అగర్వాల్, దినేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, రితేష్ అగర్వాల్, డి.పి. అగర్వాల్, పవన్ అగర్వాల్, పవన్ కుమార్‌త్రిబ్రేవాల్, రమేష్‌చంద్ అగర్వాల్, అను కెడియా, ఉమేష్ అగర్వాల్, డింపుల్ అగర్వాల్, యోగేష్ అగర్వాల్, అర్జున్ ఫిట్‌కారీవాలా, లోకేష్ సంఘీ, ముఖేష్ అగర్వాల్, నితిన్ అగర్వాల్, పురుషోత్తమ్ అగర్వాల్, రాజేంద్ర అగర్వాల్, లలిత్ అగర్వాల్, రోషన్ అగర్వాల్, సంజయ్ అగర్వాల్, సంజయ్ అగర్వాల్, సంజయ్ అగర్వాల్, సంజయ్ అగర్వాల్, ఉమేష్ అగర్వాల్, బిక్కి సరాఫ్, ధీరజ్ అగర్వాల్, అంజన్ సరోగి, హేమంత్ అగర్వాల్, ప్రియాంక అగర్వాల్, సంజయ్ అగర్వాల్, కేశవ్ సరాఫ్, అంకిత్ గుప్తా, అంకిత్ సంఘి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాకేష్ జలనా, ప్రోగ్రామ్ కన్సల్టెంట్ అంజనీ కుమార్ అగర్వాల్, అగర్వాల్ సమాజ్ సెంట్రల్ ప్రెసిడెంట్, మనీష్ అగర్వాల్ రూపేష్ అగర్వాల్, గౌరవ మంత్రి వికాస్ కేషన్, సహ మంత్రి సీమా జైన్, కోశాధికారి అచల్ గుప్తా, పదవీ విరమణ చేసిన మనీష్ అగర్వాల్, అగర్వాల్ సమాజ్ అగర్వాల్ సమాజ్ వివిధ శాఖల ఆఫీస్ బేరర్లు సభ్యులు మద్దతు అందించారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్, జనవరి 27, (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ వివరాలను వెల్లడించారు.

**నామినేషన్ల స్వీకరణ :** జనవరి 28 నుంచి జనవరి 30 వరకు.నామినేషన్ల పరిశీలన : జనవరి 31.

లి పోలింగ్ తేదీ: ఫిబ్రవరి 11.

**కౌంటింగ్ మరియు ఫలితాలు** : ఫిబ్రవరి 13.

**ఓటర్ల సంఖ్య :** ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**బ్యాలెట్ విధానం** : ఈసారి మున్సిపల్ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించనున్నట్లు ఎస్ఈసీ స్పష్టం చేసింది. **పదవుల ఎన్నిక** : ఫిబ్రవరి 13న ఫలితాలు వెల్లడైన తర్వాత, ఫిబ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు మరియు వైస్ ఛైర్మన్ల ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరగనుంది.ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో సంబంధిత మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది.

# కైకలూరులో హెల్మెట్ స్పెషల్ డ్రైవ్

**శిక్షలకన్నా భద్రతకే ప్రాధాన్యం ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ**



**కైకలూరు జనవరి 27 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ స్పెషల్ డ్రైవ్?ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ జయశర్మ, కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రూరల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, కైకలూరు టౌన్ ఎస్?ఐ వెంకట కుమార్?తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ వాహన తనిఖీల్లో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులపై జరిమానాలు విధించకుండా, తక్షణమే హెల్మెట్ కొనుగోలు చేయించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. శిక్షలకన్నా భద్రతే ముఖ్యమని స్పష్టం చేస్తూ, ప్రతి వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.అలాగే మైనర్?లు వాహనాలు నడుపుతున్న ఘటనలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో మళ్లీ మైనర్లు మోటార్ సైకిళ్లు నడిపితే, వారితో పాటు వారి తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ జయశర్మ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల్లో ఎక్కువగా యువత ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేగానికి లోనవకుండా భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు."వేగం వద్దు ప్రాణం ముద్దు" అనే సందేశాన్ని ప్రజలకు తెలియజేస్తూ రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

# సఫాయి కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తాం!!

- కార్మికుల సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం
- స్కావెంజర్లు, రోడ్ స్వీపర్ల సంక్షేమం కోసం నిరంతర కృషి
- క్షేత్రస్థాయిలో పరిష్కార దిశగా అడుగులు వేస్తా
- జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు కొండ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**సఫాయి కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తాం అని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు కొండ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో స్కావెంజర్ రిహాబిలిటేషన్ జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యులు కొండ కుమార్ ఆధ్వర్యంలో సఫాయి కార్మికుల పరిచయ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్న స్కావెంజర్లు, డ్రైన్ క్లీనింగ్ కార్మికులు మరియు రోడ్ స్వీపర్ల హక్కుల పరిరక్షణ కోసం తాను నిరంతరం అంకితభావంతో పాటుపడతానని కీలక వ్యాఖ్యలు చేశారు. క్షేత్రస్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వాటిని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా గట్టి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు పులి మోహన్ పాల్గొని కార్మికుల హక్కుల పట్ల అవగాహన కల్పించగా, వారితో పాటు అన్వర్, రవి, రాంబాబు వంటి ముఖ్య నేతలు హాజరై తమ మద్దతును ప్రకటించారు.

# ఓసి , జేఏసీ, ఈడబ్ల్యూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బోయినపల్లి వినోద్ రావు

**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):**ఓసీ-జేఏసీ-ఈడబ్ల్యూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా,శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా బోయినపల్లి వినోద్ రావును నియమించారు.మదినగూడలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓసీ జేఏసీ జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి వినోద్ రావుకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నల్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ అగ్రకులాల్లోని నిరుపేదల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ఓసీ జేఏసీ ఏర్పాటైందన్నారు.వరంగల్?లో నిర్వహించిన సింహగర్జనను భారీగా విజయవంతం చేసిన ఓసీ వర్గాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అగ్రకుల సంఘాల నాయకులంతా ఏకమై నిరుపేదల హక్కుల సాధనకు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.శేరిలింగంపల్లిలో అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగిన వినోద్ రావును రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా,నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించామని తెలిపారు.వినోద్ రావు మాట్లాడుతూ తాను 1986 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నానని,ఎన్?ఎస్?యూఐ కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శిగా,జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించినట్లు పేర్కొన్నారు.2002లో శేరిలింగంపల్లి సేవాదళ్ చైర్మన్?గా బాధ్యతలు నిర్వహిస్తూ వైఎస్ఆర్ పాదయాత్రలో కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో నాటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారని అన్నారు.అనంతరం గ్రేటర్ సేవాదళ్ చైర్మన్‌గా సేవలందించినట్లు వివరించారు.మదినగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం చైర్మన్?గా ఆలయ పునర్నిర్మాణంలో కీలక భూమిక పోషించినట్లు తెలిపారు.తన పనితీరును గుర్తించిన ఓసీ జేఏసీ




జాతీయ,రాష్ట్ర నాయకత్వం తనకు రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్ష బాధ్యతలతో పాటు శేరిలింగంపల్లి అధ్యక్ష పదవిని అప్పగించిందని అన్నారు.నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,నియోజకవర్గంలోని అగ్రకుల నిరుపేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని వినోద్ రావు స్పష్టం చేశారు. ఓసీల్లో కేవలం 10 శాతం మంది మాత్రమే ఆర్థికంగా అభివృద్ధి చెందగా,మిగిలిన 90 శాతం మంది జీవన పోరాటంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య, వైద్యం,ఆర్థిక,సామాజిక రంగాల్లో వెనుకబడిన ఓసీల హక్కుల కోసం పోరాడతానన్నారు.ఈ క్రమంలో ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ఓసీ జేఏసీ మహాధర్నాను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి అగ్రకుల నిరుపేదలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఓసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శులు కొడాలి శ్రీధర్,శేరి అంతిరెడ్డి,విద్యాసాగర్,సభ్యులు దండమూరి ప్రసాద్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : యార్లగడ్డ

**వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

**గన్నవరం : జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత టిడిపి నాయకులు, కార్యకర్తలు పై ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ స్థాయి నాయకుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హాజరైన యార్లగడ్డ పార్టీని బలోపేతం చేసే అంశాలపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పలువురు మంత్రులు ఇతర ముఖ్య నాయకులతో కలిసి చర్చించారు. అనంతరం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మీడియా రంగం పట్ల అనుసరించాల్సిన వైఖరి పై నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో యార్లగడ్డ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రభుత్వంపై బురద జల్లుతూ వస్తున్న వ్యాఖ్యలను తిప్పి కొట్టాలన్నారు. మీడియా అనేది కేవలం వార్తలు చూపించే సాధనం కాదని అది ప్రజల ఆలోచనలను మలిచే శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు. మీడియా ముందు మాట్లాడేటప్పుడు లేదా ప్రెస్ మీట్లో పాల్గొనేటప్పుడు, పొడవైన ఉపన్యాసాలు తగ్గించాలని చిన్నగా, స్పష్టంగా చెప్పిన విషయాలనే ప్రజలు గుర్తుంచుకుంటారని యార్లగడ్డ తెలిపారు. అందుకే ప్రతి నాయకుడు 5 నుంచి 6 నిమిషాలకు మించకుండా, గరిష్ఠంగా మూడు ప్రధాన పాయింట్లతోనే మాట్లాడాలి. ప్రతి పాయింట్?లో ఒక స్పష్టమైన వాక్యం, దానికి ఆధారమైన ఒక రుజువు, ప్రజల జీవితానికి సంబంధించిన ఒక ఉదాహరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ఫార్ములా పాటిస్తే మన మాటలు ప్రజల మనసుల్లో నిలిచిపోతాయన్నారు. మన ప్రభుత్వం తీసుకునే పెద్ద నిర్ణయాలపై ప్రతిపక్షం తరచుగా అపోహలు సృష్టిస్తోందని, అమరావతికి 32 వేల ఎకరాలు ఎందుకని ప్రశ్నిస్తున్నారని దీనికి మన సమాధానం భావోద్వేగంతో కాకుండా పరిశోధన ఆధారంగా ఉండాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టులైన చైనాలో బీఏండి మెగా ఫ్యాక్టరీ (దాదాపు 34 వేల ఎకరాలు), రిలయన్స్ జామ్?నగర్ ఎనర్జీ ఉ రిఫైనరీ హబ్ (25 వేల ఎకరాలకు పైగా) వంటి ఉదాహరణలు మనకు స్పష్టంగా చూపిస్తున్నాయన్నారు. భవిష్యత్తును నిర్మించడానికి భవిష్యత్తుకు సరిపడా స్థలం అవసరం కనుక అమరావతి భూముల కోసం కాదు, లక్షల ఉద్యోగాలు, వేల పెట్టుబడులు, తరాల అభివృద్ధి కోసం రూపొందించిన రాజధాని ప్రణాళికని తేల్చిచెప్పారు. అదే విధంగా పిపిపి విధానం పై కూడా ప్రతిపక్షం తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తోందని, "ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుకు అప్పగిస్తున్నారు" అని అంటున్నారు కానీ వాస్తవం ఏమిటంటే, పీపీపీ అంటే అమ్మడం కాదు ప్రజలకు సేవలను వేగంగా అందించడం. గుజరాత్?లో పీపీపీ ద్వారా మెడికల్ సీట్లు మూడు రెట్లు పెరిగాయని గుర్తు చేసారు. కర్ణాటకలో ప్రభుత్వ ఆసుపత్రులపై భారం తగ్గింది. బ్రిటన్?లోని ఎన్ హెచ్ ఎస్ కూడా ఈ మోడల్ ద్వారా వేగంగా మౌలిక వసతులు అభివృద్ధి చేసిందన్నారు. ప్రజలకు వైద్యం ఇప్పుడే కావాలి, పదేళ్ల



తర్వాత కాదని ఇదే మన విధానానికి కేంద్రబిందువు గా వివరించారు. ప్రతిపక్షం చేసే ప్రతి ఆరోపణకు మన దగ్గర ఒక బలమైన ఆధార పాయింట్ ఉండాలని ఒక నిర్ణయం తీసుకున్నామంటే, దానికి ఒక ప్రపంచ ఉదాహరణ, ఒక దేశీయ విజయం, ఒక స్థానిక లాభాన్ని ముందే సిద్ధం చేసుకోవాలన్నారు. ఇది లేకపోతే మన మాటలు బలహీనంగా కనిపిస్తాయి. పరిశోధన మన ఆయుధమని వాస్తవాలు మన రక్షణ కవచం గా పేర్కొన్నారు. మన కమ్యూనికేషన్ శైలి ఎప్పుడూ సానుకూలంగా ఉండాలని, ప్రజల పక్షాన ఉన్నామని, పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని, చెప్పిన మాటను అమలు చేస్తున్నామని ప్రతి వాక్యంలో ప్రతిబింబించేలా మాట్లాడాలని సూచించారు. ప్రతికూల వార్తలు వచ్చినప్పుడు వాదించకూడదని, ఒక వాక్యంలో నిజాన్ని చెప్పటంతోపాటు దానికి ఆధారాలు చూపించటంతోపాటు దానిపై మనం తీసుకుంటున్న చర్యలను వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనను గాడిలో పెట్టడంతో పాటు, ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు కొన్ని లక్షల మంది ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు గుర్తు చేశారు. అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని వీటన్నిటినీ మీడియా ద్వారా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. నాయకులు కార్యకర్తలు రోజులో కొంత సమయాన్ని పార్టీ కోసం కేటాయించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు యువ నేత లోకేష్ పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి 2029లో ప్రతిపక్ష పార్టీని సింగిల్ డిజిట్ కే పరిమితం చేసే దిశగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు యార్లగడ్డ పిలుపునిచ్చారు. ముందుగా ఎన్.టీ.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# బాధ్యతలు స్వీకరించిన ఏసిపి చక్రపాణి



**జవహర్ నగర్ జనవరి 27: (వార్తా ప్రభ)**జవహర్ నగర్ డివిజన్ ఏసిపి గా ఎస్ చక్రపాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్గిరి ఏసీపీగా పని చేస్తున్న చక్రపాణి ఇటీవలె జవహర్ నగర్ కు బదిలీపై వచ్చారు. ఏసీపీగా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు చార్జి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపి చక్రపాణి మాట్లాడుతూ తన పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో శాంతి భద్రతలను కాపాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని శాంతి భద్రతల పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. పోలీసుల ప్రతిష్టను పెంచే సరికొత్త నూతన విధానాలతో ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# క్రీడల వల్ల ఏకాగ్రత, శరీరక ధారుడ్యం పెరుగుతాయి

**బి.జె.పి.నేత గుండె గణేష్ ముదిరాజ్**





**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):**గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ డివిజన్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. టోర్నమెంట్ ఫైనల్ పోటీలో మక్త వారియర్స్ జట్టు కెప్టెన్ జె.శ్రీధర్, మక్త లెజెండ్రీ జట్టు కెప్టెన్ కే.నాగులు మధ్య ఉత్కంఠభరితమైన పోరు సాగింది.ఈ పోటీలో మక్త లెజెండ్రీ జట్టు విజయం సాధించింది.పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయగా,విజేత జట్టుకు ట్రోఫీని గణేష్ ముదిరాజ్ అందజేశారు.ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ యువత క్రీడలపై దృష్టి సారించాలని,క్రీడల వల్ల ఏకాగ్రతతో పాటు శారీరక దారుఢ్యం కూడా పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాజరవు శీను పాల్గొన్నారు.

# కేసులతో భయపెట్టలేరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అపజయమే

**టిఆర్ఎస్ సీనియర్ యువనేత చిర్రా రవీందర్ యాదవ్.**



**శేరిలింగంపల్లి, జనవరి 27 (వార్తాప్రభ)** కాంగ్రెస్ సర్కార్ తీరుపై శేరిలింగంపల్లి యువ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.సిట్ విచారణ పేరుతో ప్రతిపక్ష నేతలను వేధించడం సరికాదని ఆయన మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీని చూసి కాంగ్రెస్ నేతలకు ఓటమి భయం పట్టుకుందని,ఆధారాలు చూపే దమ్ములేకుండా డైలీ సీరియల్?లా డ్రామా నడుపుతున్నారని విమర్శించారు.ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావును కలిసి చిర్రా రవీందర్ యాదవ్ సంఘీభావం తెలిపారు.సిట్ విచారణ సందర్భంలో యువనేతలతో కలిసి మద్దతు ప్రకటించారు.సిట్ విచారణ పేరుతో అణిచివేసే కుట్రలు సాగుతున్నాయని, అయినప్పటికీ న్యాయం తప్పక గెలుస్తుందనే ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్ష నేతలను వేధించే చర్యలు వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు.కేసులు పెట్టి రాజకీయంగా గెలవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్?కు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యువ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక-మానసిక వికాసం సాధ్యం

● ఎం.ఎస్.ఎన్ చారిటీస్ క్రీడా సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు



**కాకినాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** మహదాత శ్రీ మల్లాడి సత్యలింగం నాయకర్ 111వ వర్ధంతిని పురస్కరించుకుని ఎం.ఎస్.ఎన్ చారిటీస్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు సిబ్బందికి వైభవంగా క్రీడా సంబరాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. పుస్తక విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం. గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించడం నేర్పేది క్రీడలే. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరం అని ప్రేరణాత్మకంగా అన్నారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ మ్యాచ్?ను ఎమ్మెల్యే ప్రారంభించారు. చైర్మన్ ఎలెవన్, ఈ.వో ఎలెవన్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. విద్యార్థులకు పరుగు పందెం, క్రికెట్, షాట్‌పుట్, కబడ్డీ, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలు నిర్వహించగా, సిబ్బందికి క్రికెట్, చెస్, క్యారమ్స్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎన్ చారిటీస్ చైర్మన్ మల్లాడి కార్తిక నాయకర్, అసిస్టెంట్ కమిషనర్ కారస్పాండెంట్ చాగంటి సురేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు నులుకుర్తి సత్యసాయి, రాళ్ళపూడి ప్రకాష్, పి. లక్ష్మీప్రసన్న, పి. దుర్గప్రసాద్, పి.రాంజీ, ఎం.దుర్గప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉషా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ సోమరాజు, ఎన్.టి.వి అవధాని,హోత చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు. ఈ క్రీడా కార్యక్రమాలను వ్యాయామ ఉపాధ్యాయులు వి. గోవింద,ఫిజికల్ డైరెక్టర్ మహాలక్ష్మీ సమర్థవంతంగా నిర్వహించారు. క్రీడాస్ఫూర్తితో విద్యార్థులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూటమి పాలనలో గుడివాడకి రు|| 237.65 కోట్లు మంజూరు

● మున్సిపల్ పార్కులో రూ. 1.17 కోట్లతో చెయ్యనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** గుడివాడ మీద ప్రేమతో వచ్చిన నేను ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక 1 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్కులో రూ 1.17 కోట్ల సీఆర్డీఏ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దలు, చిన్నారులు ఉల్లాసంగా గడిపేలా పార్కులో చేయనున్న ఏర్పాట్ల వివరాలను మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గుడివాడలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. రెండు దశాబ్దాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం రూ. 237.65 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. ఇప్పటికే అత్యధిక శాతం నిధులతో గ్రామాల్లో, గుడివాడ పట్టణంలో అనేక ప్రాంతాల్లో రోడ్లు, త్రాగునీటి సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూర్రగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబశివరావు, మరీదు రోహిణ్, యక్కలి మణిదీప్, దేవాది నాగేశ్వరరావు, రఫీ, సీతారామ్, గొర్ల శ్రీలక్ష్మి, తులసి రాణి, మల్లికా బేగం, మరీదు కరుణ, సునీత, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎం.ఇ. ప్రసాద్, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేద్దాం.. కలకాలం జీవిద్దాం

## వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారిచే 9వ జత నేత్రాల సేకరణ..

**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో మూడు స్తంభాల నాగన్న సత్రము లో నివాసముంటున్న కొల్లిపర బసవేశ్వరరావు వయసు 72 సంవత్సరములు వృద్ధాప్యంతో మరణించగా వారి సోదరుడు వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ పూర్వపు అధ్యక్షులు అయిన కొల్లెపర వెంకట నరసింహారావు నేత్ర దాన ప్రోత్సాహకులు గాదె మోహన్ బాబు గారికి తెలియజేయగా వారు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ మహేష్ ద్వారా కార్నియాలను సేకరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మనిషి మరణానంతరం ఉపయోగపడే ఏకైక అవయవం కార్నినియాలు మాత్రమే అని తెలియజేశారు వీటిని బూడిద పాలు మట్టి పాలు చేయకుండా మరో ఇరువురికి చూపుని ప్రసాదించే విధంగా ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని కోరుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లిపర వెంకట నరసింహారావు క్లబ్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# మా జోలికి వస్తే ఊరుకోం..

## పేర్ని నానికి గుడివాడ బిసి నాయకుల స్ట్రాంగ్ వార్నింగ్..

**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే తాము చూస్తూ ఊరుకోమని గుడివాడ బిసి నేతలు హెచ్చరించారు. స్థానిక ఏలూరు రోడ్ లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి.సి నాయకులు కొలుసు రాజా, టిడిపి పట్టణస్థాయి నాయకులు పంద్రాజు సాంబయ్య లు మాట్లాడుతూ చాట్రాయి మండలంలో వైసిపి నేత పేర్ని నాని వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వ్యక్తి ఆయనే అంటూ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో దొంగ పట్టాలు ఇచ్చి రెవెన్యూ అధికారులు రోడ్డున పడటానికి కారణం పేర్ని నాని కాదా.. ? అని ప్రశ్నించారు. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబును విమర్శించే అర్హత పేర్ని నానికి లేదని విమర్శించారు. నాడు బందరు పోర్టు పేరుతో రాజకీయ డ్రామాలు ఆడిన వ్యక్తి ఆయన కాదా... ? అని నిలదీశారు. పేర్ని నానిని ప్రజలు ఛీకొడుతున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. ఎర్ర మట్టి అమ్ముకుంటున్నాడంటూ మంత్రి పార్థసారథి అంటూ.. ముఖ్యంగా బిసి నేతలను విమర్శించడమే పనిగా పెట్టుకున్న పేర్ని తన పద్ధతి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలుగు మహిళ నాయకురాలు యార్లగడ్డ సుధారాణి మాట్లాడుతూ పేర్ని నానికి బిసి నాయకులను విమర్శించే స్థాయి కనీస అర్హత లేదన్నారు. క్యాసినో సంస్కృతిని తీసుకొచ్చిన వారే నేడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేవలం చంద్రబాబు సంక్షేమ పాలన చూసి భరించకోలేక ఈ విధమైన ఆరోపణలకు చేస్తున్నారనీ విమర్శించారు. ఇకముందు కూడ ఇదే విధంగా కొనసాగితే మీ ఇంటికి దగ్గరకొచ్చి తగిన గుణపాఠం చెబుతామన్నారు. మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు మాట్లాడుతూ మనుషుల్ని రెచ్చగొచ్చి రాజకీయం చేసుకుందుకే ఈ నాయకుడి ధ్యేయం అన్నారు. బ్రిటిష్



పాలనకు కేరాఫ్ అడ్రస్ జగన్మోహనరెడ్డి పాలన అంటూ నేటికి ప్రజలు ఆ దారుణాలు మరువలేదని పేరు చెబితే ఉలిక్కి పడుతున్నారన్నారు. మంత్రి పార్థసారథి మూడు నియోజకవర్గాల్లో పోటీచేసిన గెలిచిన దమ్మున్న నాయకడని కొనియాడారు. పేర్ని నానిను నమ్మవద్దంటూ హితవు పలికారు. కళింగ కార్పోరేషన్ డైరెక్టరు మజ్జాడ నాగరాజు మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన నాయకులను చులకన భావంతో మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. బలహీన వర్గాల పార్టీ అని చెప్పుకునే వైఎస్సార్సీపి పార్టీ అధినాయకుడు మాజీ సిఎం జగన్మోహనరెడ్డి గణతంత్ర వేడుకల్లో ఎక్కడ పాల్గొన్నడ అంటూ ప్రశ్నించారు. ఇది కదా బి ఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చడం కాదా విమర్శించారు. అధినాయకుడి బాటలోనే పార్టీ నాయకులు కూడ బడుగు బలహీన వర్గాల ప్రజా ప్రతినిధులను అవమానిస్తున్నారని అరోపించారు. ఈ సమావేశంలో నాయకులు నెరుసు కాశీ, గొర్ల శ్రీలక్ష్మీ, పంచుమర్తి శ్రీనివాసరావు, హరిబాబు, కె. ప్రభు, వంగపండు ఆదినారాయణ, కొలుసు సతీష్, దేవాది నాగేశ్వరరావు, కోలవెన్ను గోపాలకృష్ణ, వీర్ల వెంకటేశ్వరరావు, బి రాజేష్, లోయ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకు, ప్రతిభకు దీవెన కు అవార్డు..



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** 77వ రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా లో స్వయం సహాయక సంఘాల కు ఉత్తమ సేవలు అందించి, అలాగే ఉద్యోగ విధులు సామాజిక సేవల తదితర ప్రజాహిత సేవ కార్యక్రమలలో పాల్గొని ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తింపుగా గుడివాడ మెప్మా డిపార్టుమెంట్‌కి చెందిన రిసోర్సి పర్సన్ శ్రీమతి యమ్ దీవెన కృష్ణాజిల్లా కలెక్టరు డి.కె. బాలాజీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డు అందుకున్న దీవెన మాట్లాడుతూ తమ కృష్టానికి ప్రతిఫలంగా ఈ అవార్డులు అందుకోవడం సంతోషదాయకమన్నారు. అవార్డులు అందుకున్న వారికి సహచర ఉద్యోగులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. ఉత్తమ అవార్డు రావడం పట్ల స్థానిక మెప్మా సిఎంఎం బసవేశశ్వరరావు, స్టేడియం జాయింట్ సెక్రటరీ కిలారపు రంగప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ నేతలు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, సనక సుబ్బారావు, యార్లగడ్డ సుధారాణి, టిఎన్ఎఫ్ ప్రెసిడెంట్ ఎం. ప్రతిమ, కుమారి, శాంతి, కొలుసు సునీత నాగరాణి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# సేవా పురస్కారం అందుకున్న ఎమ్మీఓ రజని కి అభినందనలు..



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ మరియు మండలం లోనీ పాఠశాలల్లో చదివే చిన్నారుల విద్యాభివృద్ధికై అనుదినం కృషి చేస్తూ, ఎల్లప్పుడూ ఉపాధ్యాయులను చక్కని మార్గదర్శిలా ప్రోత్సహిస్తూ, వారికి అందించాల్సిన ప్రయోజనాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ మండల విద్యాశాఖను అభివృద్ధి పథం లో పయనింప చేస్తున్న మండల విద్యాశాఖ అధికారిణి-1 శ్రీయుత సిహెచ్ రజనీ కృష్ణా జిల్లాలో ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి-1 పురస్కారానికి ఎంపికై గణతంత్ర దినోత్సవ సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ వారి నుండి అవార్డు స్వీకరించిన సందర్భంగా ఆమెకు ఎస్ టి యు గుడివాడ పట్టణ శాఖ పక్షాన అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్.టి.యు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కేజే డేనియల్, పరసా శ్రీను, అరవింద్, పి.వి. ఎన్.డి.ప్రసాద్, శ్రావణి, ఎస్.ఎస్.భవాని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల జాతీయ స్థాయి కార్యశాల...



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా స్ట్రక్చర్స్ విభాగాధిపతి కొడాలి జీవన్ కుమార్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి జి.హనుమనరేంద్రల ఆధ్వర్యంలో జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై ఐదు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి కార్యశాలకు మిరిఫిక్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ మేనేజింగ్ డైరెక్టర్ బండి ప్రేమ్ కుమార్ మరియు మెంటాం కె.రఘువరన్ లు రిసోర్స్ పర్సన్స్ గా విచ్చేశారు. వీరివురూ విద్యార్థులకు జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కి సంబంధించిన లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్, అప్లికేషన్ ప్రోగ్రామ్ ఇంటర్ఫేస్, ప్రాక్టికల్ అప్లికేషన్స్, రియల్ టైమ్ ప్రాజెక్ట్ పై అవగాహన, జెనరేటివ్ మోడల్ ఫర్ రేడియో ఐ క్యూ డేటాల పై విద్యార్థులకు నిశితంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఐదు రోజుల పాటు వివరిస్తారు. కార్యశాలలో 120 మంది విద్యార్థులు పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు యూనివర్సిటీ పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులలో ప్రయోగాత్మక సరళిని పెంపొందించడానికి తరచూ కార్యశాలలను, సెమినార్ లను ఆయా రంగాలలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్‌ల ద్వారా ఏర్పాటు చెయ్యడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, కార్యక్రమ సమన్వయకర్త వి.రాము, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఆఖరి రోజున ఏ ఐ "హేకతాన్" ను నిర్వహిస్తారు.

# అపోహలు పోవాలి.. అవగాహన పెరగాలి..



**గుడివాడ,జనవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక సిఐటియు ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ అధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం సహకారం తో స్టిగ్మా రిడక్షన్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా బి. మౌనిక (డిఆర్‌పి) మాట్లాడుతూ హెచ్ఐవి వారిని చులగనా చూడకుండ ఉండాలి అనీ వివరించారు, ఆర్ట్ మందులు వాడుకుంటూ పౌష్టికాహారం తినడం వల్ల వారి జీవిత కాలాన్ని పెంచుకోవచ్చు అనీ వివరించారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ వారికి సహకారంతో బియ్యం, బెల్లం, రాగిపిండి, వేరుశనగలు, మంచి నూనే, పల్లి ఉండ్లు, కంది పప్పు ఇవ్వవడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిబి కౌన్సిలర్ ఆరోగ్యం మాట్లాడుతూ అందరూ టిబి పట్ల అవగాహన కలిగి ఉండాలి, టిబి లక్షణాలు వివరించడం జరిగింది, తరువాత జీవిస్తున్నా వారికి పౌష్టికాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్ట్ కౌన్సిలర్ సిహెచ్ ప్రసాద్, డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ ఐజాక్, బి. రాకేష్ (జోనల్ సూపర్‌వైజరు) తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద కుటుంబాన్ని ఆదుకున్న బీసీ సంక్షేమ సంఘం



**పెడన,జనవరి 27 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని పోసిన వారి పాలెం పంచాయితీలో దురదృష్టశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కి గురి అయ్యి గంజాల వారి పాలెం లో పేరం విజయ్ కుమార్ ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి కృష్ణ అర్జున్ రావు ఆధ్వర్యంలో వారికి కావలసిన నిత్యవసర వస్తువులైన బియ్యం కట్ట, కాయగూరలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాలేపు సూరి బాబు బాబు బెల్లంకొండ లక్ష్మణరావు సిరివెళ్ల శ్రీనివాసరావు, సిరివెళ్ల సుబ్రమణ్యం,, పరశురాం బాబు ఇనుమర్తి శ్రీనివాసరావు పేరం వెంకట రామరాజు, పిచ్చికు ప్రసాద్ రావు, అమ్మిరెడ్డి నరసింహారావు గంజాల నాంచారయ్య గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ప్రముఖ నాటక రచయిత టీ తాతారావు యాదవ్ కి సన్మానం

**చోడవరం,జనవరి 27 (వార్తాప్రభ) :** చోడవరం నియోజకవర్గం బిన్నవోలు గ్రామంలో "సింహ" నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ నాటకానికి ముఖ్యఅతిథిగా యంగ్ డైనమిక్ రైటర్ టీ తాతారావు యాదవ్ వచ్చారు. సాంఘిక నాటక రంగంలో ఎక్కువ నాటకాలు రాసి, రచనా రంగంలో ప్రభంజనం సృష్టిస్తున్న టీ తాతారావు యాదవ్ ని ఈ సందర్భంగా భిన్నవోలు గ్రామ నాటక సమాజవాలు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ నాటకానికి కోడి రాజు డైరెక్టర్ మా రచయిత శ్రీ తాతారావు యాదవ్ గుంటూరు జిల్లా నుండి మా గ్రామానికి రావటం మాకెంతో సంతోషం ఆనందాన్నిచ్చిందని నాటక సమాజం వారు కొనియాడటం జరిగింది. భవిష్యత్తులో ఇంకా మంచి మంచి నాటకాలు రాసి మా నాటక సమాజాలకు అందించాలని కళాకారులను, కళాభిమానులకు, కళా పోషకలను ప్రోత్సహిస్తున్న టీ తాతారావు యాదవ్ కి వారు తమ అభినందనలు తెలియజేయడం జరిగింది. టీ తాతారావు యాదవ్ కలం నుండి టైగర్ సింహ ,లెజెండ్ సింహ, రౌడి బుల్లెట్, రౌడీ సింహాలు, కత్తిలాంటి కుర్రోళ్ళు, కాటమరాయుడు, నువ్వే కావాలి, చిరుత పులి, చత్రపతి, జగత్ కంత్రిలు, టైగర్ దేగ, బద్రీనాథ్, న్యూ సర్దార్, టైగర్ బుల్లెట్, అక్కండగర్జన, రౌడీ ధర్బర్, నువ్వొస్తావని, అమర ప్రేమ, కార్తీకదీపం తదితర 60 సాంఘిక నాటకాలు రచించడం జరిగింది పెద్దకాకాని



మండలం గుంటూరు జిల్లా ఉప్పలపాడు గ్రామంలో నివసిస్తున్న టీ తాతారావు యాదవ్ శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు అన్ని జిల్లాల్లో తాతారావు యాదవ్ రాసిన సాంఘిక నాటకాలే ఆడటం జరిగింది. వందల స్టేజీల మీద సన్మానాలు చేయించుకోవడం జరిగిందిజాతీయ కళాకారుల సంక్షేమ సేవా సంఘం బహుకళలకు రాష్ట్ర ఇన్చార్జిగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా టీ తాతారావు యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది.

# పశువుల పోషణ పై మరింత అవగాహన ఉండాలి

## -విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు



**హనుమాన్ జంక్షన్,జనవరి 27 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకాని కళ్యాణ మండపం లో కృష్ణా మిల్క్ యూనియన్ సంఘ అధ్యక్షులతో చైర్మన్ చలసాని ఆంజనేయులు సమావేశమయ్యారు. 1995 ఏసిటి బైలా గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. అధిక పోషక విలువలు కలిగిన మేలు జాతి గడ్డి అయిన హెడ్జ్ లూసర్న్,జ్యూరీ పశుగ్రాసంఉపయో గురించి,ఇటీవల ప్రారంభించిన రెజీ వెట్ కేర్ ఆఫ్ వాడకం ఉపయోగం ,రిపీట్ బ్రీడింగ్ ఫాలోప్,లాభసాటి పశుపోషణకు గాను తగు సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంకా విజయా డెయిరీ జనరల్ మేనేజర్ పారి హాజర్వెల్, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ లింగం ,కోపరేటివ్ ఆఫీసర్ గురునాధం , పాలకవర్గ సభ్యురాలు శనగల వెంకట శివ జ్యోతి,ఫీడ్ కమిటీ సభ్యులు పిన్నమనేని లక్ష్మి ప్రసాద్ , సంఘ అధ్యక్షులు , మేనేజర్ మాగంటి హరిబాబు,సూపర్ వైజర్లు పాల్గొన్నారు .

# కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత - ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్....




**కృత్తివెన్ను,జనవరి 27 (వార్తాప్రభ) :** బంటుమిల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని మారుతున్న డిజిటల్ టెక్నాలజీనీ అందిపుచ్చుకొని దానిలో మంచి తీసుకునే ముందుకు వెళ్లాలని మన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేది సమాజంలో మనకు గౌరవం తెచ్చేది ఒక్క చదువుతోనే సాధ్యమని అన్నారు, మన రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఉండటం ఇప్పటి విద్యార్థినీ విద్యార్థులు అదృష్టమని అన్నారు, తల్లికి వందనం మధ్యాహ్న భోజనం వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపట్టి తల్లిదండ్రులకు ప్రోత్సహిస్తూ పిల్లలు చదువుకోవడానికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా పై చదువుల కోసం గవర్నమెంట్ నుంచి ఏటువంటి సాయం కావాలన్నా మేమున్నామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండలం టిడిపి అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు మల్లేశ్వరశీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓడుగు తులసిరావు, జడ్పీటీసీ వెంకటరమణ, సన్నాళ్ల ప్రసాద్, యాళ్ళ శివ , నజీర్, మరియు కూటమి నాయకులు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# లక్షలాదిగా భక్తులు తరలివచ్చే శ్రీ కాటమరాజు తిరునాళ్లు

# మార్చి 18న ప్రభుత్వ శాఖల సహకారం అందించండి

## –సబ్ కలెక్టర్ కు పాలకవర్గం విజ్ఞప్తి



**మార్కాపురం,జనవరి 27 (వార్తాప్రభ) :** రానున్న మార్చి నెల 18వ తేదీన జరగనున్న శ్రీ కాటంరాజు తిరునాళ్ల సందర్భంగా మార్కాపురం సబ్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్, ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ లు అందజేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సుమారు ఒకటిన్నర లక్షలకు పైగా వస్తున్నటువంటి భక్తుల సౌకర్యార్థం కమిటీ వారికి తోడ్పాటుగా నిలిచి వివిధ ప్రభుత్వ శాఖల వారి యొక్క సహకారాన్ని అందించవలసిందిగా సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి ని అభ్యర్థించడం అయినది. గతంలో పనిచేసినటువంటి అనేకమంది ఆర్డీవోలు సబ్ కలెక్టర్లు ఎంతో తోడ్పాటున అందించారని తిరునాళ్ల ఏర్పాట్ల విషయంలో పూర్తిగా సహకరించాలని రానున్న తిరుణాలలో కూడా తమరి ఆధ్వర్యంలో ఆర్టీసీ గ్రామీణ నీటి పారుదల శాఖ వైద్య ఆరోగ్యశాఖ విద్యుత్ శాఖ పోలీసు శాఖ మరియు రెవెన్యూ శాఖల యొక్క అధికారుల పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని కోరడమైనది.. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ ప్రాంతంలోని అనేక సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పని చేస్తూ కాటమరాజు తిరునాళ్ల గురించి విని ఉన్నామని త్వరలో అన్ని శాఖలను సమన్వయపరిచి గతంలో అధికారులు ఏ విధంగా అయితే వివిధ రకాల ఏర్పాట్లను చేయటంతో పాటు పోలీసు శాఖ వారిచే బందోబస్తు కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. నల్లమల అడవి ప్రాంతంలో ఉన్నటువంటి కాటమరాజు గంగాభవానిల దేవస్థానానికి భవిష్యత్తులో వెలుగొండ ప్రాజెక్టు కారణంగా ప్రస్తుతం ఉన్నటువంటి జమ్మనపల్లి సుంకేసుల కాలనూతల గుణం చర్ల మీదుగా వెళ్లే దారి అందుబాటులో ఉండకపోవచ్చని మరొక దారిని ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేయాలని కూడా సూచించారు. ఆలయానికి వస్తున్నటువంటి భక్తుల సంఖ్య దినదినాభివృద్ధి చెందుతున్న కారణంగా భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడమే కమిటీ యొక్క బాధ్యతగా ఉండాలని వారు సూచించారు. సబ్ కలెక్టర్ సూచనల ప్రకారం పోలీసు శాఖ మరియు ఇతర అన్ని శాఖల అధికారులతో సంప్రదింపులు జరిపిన అనంతరం లక్షలాదిగా వస్తున్నటువంటి భక్తులకు వివిధ సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ తెలియజేశారు. చరిత్రలో ఎంతో ప్రసిద్ధిగాంచినటువంటి శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం యొక్క ప్రభావాన్ని పెంచే క్రమంలో భాగంగా భక్తుల యొక్క భూరి విరాళాలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ యొక్క సహకారంతో నభూతో న భవిష్యతి అన్నట్టుగా ఆలయాన్ని నిర్మించాలని అనుకుంటున్నట్టు సబ్ కలెక్టర్ కి విన్నవించడమైనది.. ఇప్పటివరకు అనేకమంది అధికారులు ఇచ్చినటువంటి పూర్తి సహాయ సహకారాలతోనూ సలహాలతోను కమిటీ వారి యొక్క ఐకమత్యంతోను తిరుణాలను ప్రతి సంవత్సరం వివిధ గ్రామాల భక్తుల యొక్క సంపూర్ణ సహకారాలతో పూజారుల యొక్క ఐక్యతతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ వారికి తెలియజేశారు. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని త్వరలో ఆలయ సందర్శన చేద్దామని ప్రజలందరికీ ఆమోదయోగ్యమైనటువంటి విధంగా నూతన రహదారిని ఏర్పాటు చేసుకోవడానికి కమిటీ వారు అధికారుల యొక్క సహకారాన్ని ఆశిస్తున్నామని వారికి తెలియజేయడమైనది. ఈరోజు గౌరవ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి ని కలిసిన వారిలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, బోరి గొర్ల గాలయ్య యాదవ్ లు ఉన్నారు.

# ఫిబ్రవరి25న చలో కాకినాడ పిలుపునిచ్చిన సిపి ఎంఎల్ లిబరేషన్ బుగతా బంగారాావు



**రౌతులపూడి,జనవరి 27 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండల కేంద్రమైన సిపిఎంఎల్ కార్యాలయంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ మండల కమిటీ సమావేశం జరిగింది. దీనికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగారాజు, జిల్లా కార్యదర్శి కే జనార్ధన్ హాజరయ్యారు. ఫిబ్రవరి 25 చలో కాకినాడ మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో చలో కలెక్టరేట్ తరలి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జాతి ఉపాధి చట్టాన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రయత్నం తప్ప మరొకటి కాదని వారన్నారు మహాత్ముని పేరు తీసివేసి రామ్ పేరుతో వ్యవహరించడానికి ఆర్ఎస్ఎస్ చేస్తున్నటువంటి ప్రయత్నం అని దీన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించవలసినటువంటి బాధ్యత ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు.రాబోయే కాలంలో వ్యవసాయ కూలీలకు ఉన్నటువంటి ఈ చట్టాన్ని ఎత్తివేయడానికి కావలసినటువంటి వ్యవహారమంతా కూడా కొనసాగిస్తున్నారని అందుచేత దీన్ని ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో మండలంలో ప్రధాన సమస్యలపై చర్చించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించటం జరిగింది ప్రధానంగా పారుపాక ప్రభుత్వ కొండ పోరంబోకు భూమి వలస భూస్వాముల చేతుల్లో ఉందని ఈ భూమి ప్రభుత్వం భూమి మీదనే ప్రభుత్వాధికారులు చెబుతున్న అధికార పార్టీ అండదండలతో ఆ భూస్వామి ఆ భూమిని ఏదో రకంగా తన కింద ఉంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడని పేదలు ఆ భూమిని తలో 20 సీట్లు పంచుకున్న వారికి పట్టాలు ఇవ్వడం లేదని అందుచేత పారుపాక ప్రభుత్వ బంజర భూమిని స్థానికంగా ఉన్న అన్ని కులాల పేదవాళ్ళకి పట్టాలు ఇవ్వాలని దానికోసం ప్రజలందరూ కూడా పోరాటంలో పాల్గొని విజయవంతం చేయ్యలి వారు అన్నారు.ఈ సమస్యపై చలో రౌతులపూడి కి ఫిబ్రవరి 4న తరలి రావాలి అని పిలపు నిచ్చారు.అన్ని గ్రామాల్లో ప్రచారం చేసి ప్రధానమైన సమస్యలు భూమి పట్టాలు ఇళ్ల స్థలాలు సమస్య ఆదివాసీల సమస్యలు పరిష్కరకై ఉద్యమం చెయ్యాలని అన్నారు.సమావేశంలో సిపిఎంఎల్ ప్రిపరేషన్ జిల్లా కార్యదర్శి కే. జనార్ధన్ ,మండల కార్యదర్శి సామి రెడ్డి నారాయణమూర్తి, సభ్యులు ఏలూరు లక్ష్మి ,పందిరి కుమారి, గురుజ లక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థికి వీల్ చైర్ బహుకరించిన ఉపాధ్యాయులు



**జి.కొండూరు,జనవరి 27 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని చెవుటూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పోతురాజు వాసు, కిరణ్ లు అదే పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న సంకటి సంపత్ కుమార్ అనే విద్యార్థికి 7000 రూపాయలు విలువగల వీల్ చైర్ ను బహుకరించారు.వాసు, కిరణ్ వారి తాతయ్య అమ్మమ్మ వేములకొండ లక్ష్మీనారాయణ-వెంకాయమ్మ జ్ఞాపకార్థం విద్యార్థికి వీల్ చైర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అన్నారు. విద్యార్థికి వీల్ చైర్ బహుకరించిన ఇద్దరి ఉపాధ్యాయులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**పెడన,జనవరి 27 (వార్తాప్రభ) :** పెడన మండల పరిధిలోని గురివింద గుంట గ్రామములో ఉపాధిహామీ పథకము క్రింద గురివింద గుంట నుండి కవి పురం వరకు 81లక్షలతో మంజూరు కాబడిన బిటిరోడ్డు నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి అరుణ మంగళ వారం సందర్శించారు. గ్రామము లోనే వడ్ల మన్నాడు ఆర్ ఉ బి రోడ్డు నుండి కొంగశీ చర్ల వరకు 81లక్షల అంచనాతో పూర్తి చేసిన బిటి రోడ్డును కూడా సందర్శించారు. అనంతరం ఉపాధి హామీ పథకము లోని కొప్పల్లి చేవేంద్ర గ్రామములోని ఫీల్డ్ చానల్స్ ను కూడా స్వయముగా పర్యవేక్షించారు పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారితో పాటుగా పి ఆర్ ఏఈ టీ ఏ ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాకలపాటి కి నివాళులు

# ఆర్పించిన వైఎస్ఆర్సిపి నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు,జనవరి 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన పాకలపాటి షరాబంది అనారోగ్యం తో మరణించిన విషయాన్ని తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్లి, షరా బంది భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఘన నివాళులర్పించారు. వారితో పాటు వైస్ ఎంపీపీ కనగాల శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, మాజీ సర్పంచ్ పిడతల చంద్రం, కట్టా నవీన్ తదితరులు నివాళులర్పించారు..

# జాన్సీలక్ష్మి పదోన్నతి "అభినందనలు"



**పెనుగంచిప్రోలు, జనవరి 27 (వార్తాప్రభ) :** పె నుగంచిప్రోలు మండలపరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న సిహెచ్ జాన్సీ లక్ష్మి పదోన్నతి పొంది సీనియర్ అసిస్టెంట్ గా మండల పరిషత్ కార్యాలయం కంచికచర్ల కు బదిలి అయిన సందర్భంగా పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ శ్రీమతి శ్రీను మరియు వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాసరావు ( వాసు) ఆఫీసు ఏ వో సిద్ధారెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ కెవి సుబ్బారావు సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ మిగతా సిబ్బంది శ్రీమతి జాన్సీ లక్ష్మి కీ అభినందనలు తెలియజేయడమైనది...

# దివ్యాంగురాలు కె.జ్ఞాపికశ్రీ కి ల్యాప్‌టాప్ బహుకరణ

- దాత ఎస్.శశిధర్ రెడ్డి (యుఎస్ఎ) అర్థిక సహకారంతో రూ.80 వేలు విలువగల ల్యాప్‌టాప్ అందజేసిన కోయ సుధ





**మైలవరం,జనవరి 27 (వార్తాప్రభ) :** డేటాసైన్స్ ఫస్ట్ఇయర్ చదువుతున్న దివ్యాంగురాలు కె.జ్ఞాపికశ్రీ కి స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ దాత అర్థిక సహకారంతో రూ.80 వేలు విలువగల హెచ్ పి కంపెనీ ల్యాప్‌టాప్ ను మంగళవారం తన కార్యాలయంలో అందజేశా రు.ఈ సందర్భంగా కోయ సుధ మాట్లాడుతూ విద్యార్థిని జ్ఞాపికశ్రీ తన చదువు నిమిత్తం ల్యాప్‌టాప్ అవసరం కావడంతో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించిందనీ,వెంటనే దాత యుఎస్ఎ కి చెందిన ఎస్.శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. వెంటనే శశిధర్ రెడ్డి స్పందించి అమెరికా నుంచి ల్యాప్‌టాప్ పంపించారని తెలియజేశారు. మదర్ థెరీసా స్ఫూర్తి తో సమాజంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని,అందులో భాగంగానే దివ్యాంగురాలు కాకి జ్ఞాపికశ్రీ చదువునిమిత్తం ల్యాప్‌టాప్ ఏర్పాటు చేశామన్నారు.ల్యాప్‌టాప్ అందజేసిన శశిధర్ రెడ్డి కి సుధ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి సగ్గుర్తి విజయలక్ష్మి, అరుణ, పేరెంట్స్,భవిత సెంటర్ రాధారాణి పాల్గొన్నారు.

# రాష్ట్ర గతిని మార్చిన యువగళం - ఎంపీ పుట్టా మహేష్ కుమార్





**ఏలూరు,జనవరి 27 (వార్తాప్రభ) :** యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా యువగళం సాగిందని చెపుతూ, లోకేష్‌తో కలసి తాను కూడా పాదయాత్రలో నడిచిన రోజులను గుర్తుచేసుకున్నారు. 2023 జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర కొనసాగింది. లోకేశ్ పాదయాత్ర నిర్వహించిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఈ యాత్ర విజయానికి నిదర్శనంగా నిలిచిందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వైసీపీ ప్రభుత్వ, నాయకుల అరాచకాలు, దాడులతో రాష్ట్రం కల్లోలంగా మారిన పరిస్థితుల్లో ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపి, 2024 ఎన్నికల్లో విజయానికి బాటలు వేసిన యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. ఈ యాత్ర స్ఫూర్తితో తామంతా నిరంతరం ప్రజల్లో ఉంటూ, రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములై పనిచేస్తామని చెబుతూ ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్‌కు ఏలూరు ఎంపీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రిస్తే.. పర్యావరణాన్ని సంరక్షించినట్లే..

- విద్యార్థులకు స్వచ్ఛ చల్లపల్లి రధసారధి డాక్టర్
- డిఆర్ కె ప్రసాద్ , డాక్టర్ టి.పద్మావతి దంపతుల ఉద్బోధ.





**చల్లపల్లి/అవనిగడ్డ,జనవరి 27 (వార్తాప్రభ) :** నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గిస్తే పర్యావరణాన్ని సంరక్షించినట్లేనని స్వచ్ఛ చల్లపల్లి రధసారధి డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి దంపతులు విద్యార్థులకు సూచించారు.స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు రహదారికి ఇరువైపులా పెరుకుపోయిన చెత్త వ్యర్థాలను తొలగిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.ఈ క్రమంలో 216 ఎ జాతీయ రహదారి వద్ద శ్రమదానం తో స్వచ్ఛత కార్యక్రమం చేస్తున్న శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులను స్వచ్ఛ సుందర చల్లపల్లి పేరుతో దాదాపు పుష్కర కాలం క్రితమే స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి చల్లపల్లికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిపెట్టిన డాక్టర్ డిఆర్కె ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి దంపతులు కలిసి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి ప్రధాన శత్రువుగా ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని దైనందిన జీవితంలో స్వచ్ఛందంగా నిషేధించుకుని అమలు చేస్తే అంతకుమించిన సేవ మరొకటి ఉండదన్నారు.ప్లాస్టిక్ భూ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. ప్లాస్టిక్ వలన ఏర్పడుతున్న అనర్థాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీ ,అమ్మకం , వినియోగం ,నిల్వ ఉంచడం పై పూర్తిగా నిషేదం విధిస్తూ చట్టం చేసిందన్నారు.అలసత్వం , కొందరి స్వార్థం,అవగాహనా రాహిత్యంతో క్షేత్రస్థాయిలో చట్టం అమలుకు నోచుకోవడం లేదన్నారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం పై స్వియ నియంత్రణ కలిగి ఉండేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులతో పాటు కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివరామ ప్రసాద్, ప్రిన్సిపల్ పెమ్మసాని రమేష్ బాబు, సిబ్బందిని స్వచ చల్లపల్లి రథసారధి డాక్టర్ డి ఆర్కే ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి దంపతులు అభినందించారు.

# ప్రభుత్వంతో పాటు, దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను

# ఉపయోగించుకొని విద్యార్థులు బాగా చదవాలి - మాజీ ఎంపిపి వేగినేటి



**పెనుగంచిప్రోలు,జనవరి 27 (వార్తాప్రభ) :** ప్రభుత్వం తో పాటు దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను ఉపగించుకొని విద్యార్థులు చక్కగా చదవాలని పెనుగంచిప్రోలు గ్రామ పెద్ద లుమాజీ ఎంపిపి వేగినేటి గోపాలాకృష్ణ మూర్తి,జెడ్పిటిసి సభ్యురాలు ఊట్ల నాగమణి, మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి తదితరులు అన్నారు. మంగళవారం పెనుగంచిప్రోలు స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పిల్లలకు స్ఫూర్తి మెటీరియలును ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామం నందు హాస్టల్ మంజూరు అయితే మరో మూడున్నర ఎకరాల స్థలాన్ని ఇవ్వడానికి అభ్యంతరం లేదని పాఠశాల స్థలదాత స్వామి గోపాలరావు అన్నారు. పుస్తకాలలో ఉన్న విజ్ఞానంతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని పెనుగంచిప్రోలు కు ఉన్న గత వైభవాన్ని నిలబెట్టాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులు మాజీ ఎంపిపి వేగినేటి గోపాలకృష్ణ మూర్తి, జెడ్ పిటిసి ఊట్ల నాగమణి,మాజీ జేడీపిటిసి గజ్జి కృష్ణమూర్తిలతో పాటు ఎంపీటీసీ సభ్యురాలు జంగం వీరమ్మ, స్థలదాత స్వామి గోపాలరావు, వాసవి క్లబ్ ప్రతినిధి ఈశ్వరరావు , ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ ,వేగినేటి రమణ , వాణి, స్వర్ణలత, సంతోషభారతి, త్రివేణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# తబస్సుమ్ కు పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం




**పెడన,జనవరి 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు (పారా స్పోర్ట్స్ అసోసియేషన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు నిర్వహించిన) ఈ రోజు శ్రీ నెల్లూరు జిల్లాలో జరిగినవి. ఈ పోటీలలో కృష్ణ జిల్లా గూడూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గూడూరు లో 10 వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని అమీనా తబస్సుమ్ 400 మీటర్ల పరుగుల పోటీ లో ప్రథమ స్థానంలో నిలిచింది.గత డిసెంబర్ లో మచిలీపట్నం లో కృష్ణ జిల్లా సమగ్ర శిక్ష మరియు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ వారు సంయుక్తంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పారా స్పోర్ట్స్ లో 5 గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎంపిక కాగా మంగళవారం నెల్లూరులో ఏసి సుబ్బారెడ్డి స్టేడియం లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అండర్ 20 విభాగంలో 400 పరుగుల విభాగంలో ఫస్ట్ గా నిలిచింది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఏపిసి ఆర్ కుముదిని సింగ్ సహిత విద్య కో ఆర్డినేటర్ కె.ఏడుకొండలు గూడూరు ఎమ్ ఈ వో 1 బి శేఖర్ సింగ్ ఎమ్ ఈ వో 2 పి సుబ్రమణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి విజయ కుమారి అభినందలు తెలిపారు. ఐఈ ఆర్ పి లు పి రమాదేవి సజిని బేగం పి బేబీ షాలిని అబ్దుల్ హమీద్ లు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# అది మైనార్టీ ఫంక్షన్ హాల్లా..? లేక మల్టీపర్పస్ ఫంక్షన్ హాలా...?

## ఎమ్మెల్యే పై మండిపడ్డ టీఆర్ఎస్ నాయకులు



శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ):అది మైనారిటీ ఫంక్షన్ హాలా? లేక మల్టీపర్పస్ ఫంక్షన్ హాలా? ఎన్నికల సమయంలో ఒక మాట.. గెలిచాక మరో మాట మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మైనారిటీలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానామెట్‌లో ఫంక్షన్ హాల్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, శిలాఫలకాల మార్పుపై మాజీ కార్పొరేటర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు బొబ్బ నవతా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయల కార్తిక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంగారెడ్డి శ్రీకాంత్ యాదవ్,ఎం.డి. అల్లావుద్దీన్ పటేల్,పొట్ట నరేందర్ యాదవ్, ఎం.డి.సలీం తదితరులు పాల్గొన్నారు.ఖానామెట్‌లో ఫంక్షన్ హాల్ నిర్మాణం నాటకంగా మారిందని నేతలు విమర్శించారు.2023 అక్టోబర్‌లో నిధులు మంజూరు కాకుండానే శంకుస్థాపన చేసి,అప్పట్లో 'ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్'గా ప్రచారం చేశారని తెలిపారు.రెండేళ్లు గడిచినా పనులు మొదలుకాలేదని, తాజాగా 2025లో పాత శిలాఫలకాన్ని తొలగించి 'జీహెచ్ఎంసీ నిధులతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్' అంటూ కొత్త శిలాఫలకం పెట్టడం అన్యాయమని ఆక్షేపించారు.ఎమ్మెల్యేపై ధ్వజమెత్తిన నవతా రెడ్డిబొబ్బ నవతా రెడ్డి మాట్లాడుతూ.. 2018,2023 ఎన్నికల సమయంలో ముస్లిం ఓట్ల కోసం మైనారిటీ ఫంక్షన్ హాల్ హామీ ఇచ్చి,ఓట్లు పొందిన తర్వాత మాట మార్చారని ఆరోపించారు.మైనారిటీల కోసం కేటాయించిన స్థలంలో పేరు మార్చి బోర్డు తిప్పడం ముస్లింలకు అవమానమని అన్నారు. ఏడేళ్లుగా అబద్ధాలతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచి, హామీలను విస్మరించి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించడం నైతిక వైఫల్యమని విమర్శించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మళ్లీ ప్రజలను మభ్యపెట్టేందుకు కొత్త నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.అల్టిమేటం రెండు నెలల్లోపు ఖానామెట్?లో మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించకపోతే ముస్లిం, హిందూ సోదరులను కలుపుకొని ఎమ్మెల్యే ఇంటి ముందు భారీ ధర్నా నిర్వహిస్తామని నవతా రెడ్డి హెచ్చరించారు.రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి,ప్రజల ఆకాంక్షల మేరకు ఫంక్షన్ హాల్ నిర్మిస్తుందని స్పష్టం చేశారు.

# వీహెచ్ పీ ఎన్టీఆర్ జిల్లా గ్రామీణ నూతన కమిటీ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, జనవరి 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** విశ్వహింద పరిషత్ ఎన్టీఆర్ జిల్లా గ్రామీణ నూతన కమిటీ ఎన్నికైంది. ఇబ్రహీంపట్నం ఫెర్రీ శివాలయంలో వీహెచ్ పీ ప్రాంత కోశాధ్యక్షుడు దుర్గా ప్రసాద్ రాజు అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా నారేళ్ల యుగంధర్ (గంపలగూడెం), కార్యదర్శిగా కొమరగిరి వాచస్పతి (నందిగామ), ఉపాధ్యక్షుడిగా దశరధి (మైలవరం), సహ కార్యదర్శులుగా దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (తిరువూరు), ఏకాంబరేశ్వర శర్మ (పరిటాల), విశేష సంపర్క ప్రముఖ్ గా అన్నవరపు క్రాంతి కుమార్ ఎన్నికయ్యారు. గంపలగూడెం మండల సమితి అధ్యక్షుడిగా ముత్యాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా సూర్య ప్రకాష్ (బుజ్జి), కార్యదర్శిగా వేములపల్లి రామకృష్ణ, సహకారదర్శక కోటా కోటేశ్వరరావు, తిరువూరు మండల సమితి అధ్యక్షుడిగా శీలం కృష్ణారెడ్డి, విస్సన్నపేట మండల సమితి ఉపాధ్యక్షుడుగా దిలీప్, కార్యదర్శిగా మోహన్, మైలవరం మండల సమితి కార్యదర్శిగా శ్రీనివాసరావు, జి కొండూరు మండల సమితి ఉపాధ్యక్షుడిగా నాగినేని శ్రీనివాస్, మణికంఠ బజరంగ్ దళ్ సంయోజక్ (ప్రముఖ్), కంచికచర్ల మండల సమితి కార్యదర్శిగా విజయ బాబు, ఇబ్రహీంపట్నం మండల సమితి కార్యదర్శి కుప్పనాతి ప్రసాద్, సహ కార్యదర్శి ఉమ్మడి జగదీష్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు యుగంధర్ మాట్లాడుతూ జిల్లాలో అందరి సహకారంతో గ్రామగ్రామానికి విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలను తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్ పీ ప్రాంత సంఘటన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకుడు దివంగత గిన్నె శ్రీను 32వ జయంతి వేడుకలు...!!!

***గంపా నవీన్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 40,డివిజన్ లో పలుసేవాకార్యక్రమాలు***

***ముఖ్య అతిధిగా పాల్గొన్న ఐజా గ్రూప్ సభ్యులు షేక్ ఇస్మాయిల్***



**విజయవాడ పశ్చిమ జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బ్యాంక్ సెంటర్ భవానీపురం 40డివిజన్ లో స్థానిక సమాజసేవకుడు దివంగత గిన్నె శ్రీను 32 వ జయంతి సందర్భంగా గంపా నవీన్ ఆధ్వర్యంలో వందలాది మంది స్థానికుల మధ్య పలు సేవాకార్యక్రమాలతోపాటు కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఐజా గ్రూప్ సంస్థ మైనార్టీనాయకులు ఐజా, షేక్ ఇస్మాయిల్‌లి భారీ కేక్ కటింగ్ చేసారు .అనంతరం రక్తదానం కార్యక్రమం లో పాల్గొని స్వతహాగా రక్తదానాన్ని చేసారు ,పేదలకు వస్త్రదానం,పండ్లు పంపిణి కార్యక్రమం అయన చేతులమీదుగా చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు 40డివిజన్ లో స్వర్గీయ గిన్నె శ్రీను సేవలు మరువలేనివి ఆయనచేసిన సేవలకు బహుమానమే నేడు అయన మనల్ని వదిలివెళ్లిన ఆయనను మనం వదలలేదు దానికి నిదర్శనమే గంపా నవీన్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఇంతటి బ్రహోత్తరమైన సేవాకార్యక్రమములు నిర్వహించారంటే గిన్నె శ్రీను చిరస్థాయిగా మనగుండెల్లో గూడుకట్టుకుని ఉన్నట్లే అని షేక్ ఇస్మాయిల్ కొనియాడారు. ఈకార్యక్రమములో షేక్ ఫారూఖ్ ,స్థానికులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామ రెవెన్యూ అధికారిగా అనూష...




పెనుగంచిప్రోలు, జనవరి 27( వార్త ప్రభ) పెనుగంచిప్రోలు మండల శీ లోని ముండ్లపాడు గ్రామ రెవెన్యూ అధికారి ఉన్నం అనూష కు ఉత్తమ రెవెన్యూ అధికారి పురస్కారాన్ని అందుకున్నారు.77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణ చేతుల మీదగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ముండ్లపాడు గ్రామ రెవెన్యూ అధికారి అనూష హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# శిల్పారామం లో సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్న చత్తీస్ గాడ్ గాంధీ శిల్పబజార్







**శేరిలింగంపల్లి,జనవరి 27 (వార్తాప్రభ)** :మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న చత్తీస్‌గఢ్ గాంధీ శిల్పబజార్ సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది.చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన సంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు ఈ బజార్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.బస్తర్ ప్రాంతానికి చెందిన మెటల్ క్రాఫ్ట్,గోండ్ పెయింటింగ్‌లు, బ్లాక్ ప్రింటింగ్ వస్త్రాలు,డ్రై ఫ్లవర్స్‌తో చేసిన అలంకరణ వస్తువులు, వెదురుతో తయారు చేసిన గృహోపకరణాలు కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నాయి.అలాగే కొస చేనేత చీరలు,జ్యూట్ బ్యాగులు,సిసల్ క్రాఫ్ట్,బిద్రీ క్రాఫ్ట్ వంటి అరుదైన కళాఖండాలు ప్రత్యేక ఆదరణ పొందుతున్నాయి.సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందించే ఈ శిల్పబజార్‌కు సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

# మంచితనానికి, మానవత్వం కి నిలువెత్తు నిదర్శనం మయూరి శ్యామ్ యాదవ్

**● పదవులకు, బిరుదులు కు వన్నె తెచ్చిన వ్యక్తి డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ● ప్రగతి సేవ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ● ప్రగతి సేవ సంస్థ అధ్వర్యంలో ఘనంగా మయూరి శ్యామ్ యాదవ్ జన్మదిన వేడుకలు, సామాజిక సేవ కార్యక్రమాలు..**








**గూడూరు, జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రగతి సేవా సంస్థ సభ్యుడు మాముదూరు రాధయ్య మయూరి శ్యామ్ యాదవ్ జన్మదిన సందర్భంగా రచించిన సన్మాన పత్రంను ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ బహుకరించడం జరిగింది... మంచితనం, మానవత్వంతో తను చేసిన సేవలకు, నిర్వహించిన పదవులకు వన్నె తెస్తూ అనేక బిరుదులు పొందిన శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు "జీవన్ దాన్ డోనర్"(అవయవ దానం డోనర్) డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రగతి సేవ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ తెలిపారు. ప్రగతి సేవ సంస్థ అధ్వర్యంలో మయూరి శ్యామ్ యాదవ్ జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు పది కుర్చీలను గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ షరీన కి అందించడం జరిగింది.పట్టణంలోని ఓం సాయిరాం వృద్ధాశ్రమ నందు సుమారు 45 మంది వృద్ధులకు అన్నదాన వితరణ కార్యక్రమం, ఆ తదుపరి శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల ప్రధానాచార్యులు రంగనాయకులు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తో కలిసి మయూరి శ్యామ్ యాదవ్ బర్త్డే కేక్ ను కట్టింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మినీ గురుకులం హెడ్ మాస్టర్ కె వి రజిని కుమారి ఆధ్వర్యంలో (ఏ.పి.టి.డబ్ల్యూ.ఆర్) విద్యార్థులు ఉపాధ్యాయునులు కలిసి బర్త్డే కేక్ ను కట్టింగు చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బండి శ్యామ్ యాదవ్ గారి జన్మదిన పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 10 కుర్చీలను బహుకరించడం జరిగింది అని అదేవిధంగా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్.ఎం.ఓ డాక్టర్ ప్రసన్న, హెడ్నర్స్ మౌలా, మయూరి శ్యామ్ యాదవ్ అల్లుడు,వనజా కృష్ణ కళ్యాణ మండపం ఇంచార్జ్ ఆనంద్, ప్రగతి సేవ సంస్థ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, వివిఎంసి మెంబర్ వెంకటేశ్వర్లు, వాచ్ షాప్ రాము, పచ్చ శ్యామ్, కోట వెంకటేశ్వర్లు, డిష్ నాగరాజు, కృష్ణారెడ్డి, విజయ్ వెంకట్రావ్, నాగేంద్ర, హాస్పిటల్స్ సిబ్బంది, వృద్ధాశ్రయం కేర్ టేకర్ కళ్యాణి, శిశుమందిర్ ఆచార్యులు రంగనాయకులు, మినీ గురుకులం హెడ్మాస్టర్ రజిని కుమారి మరియు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తారకరామా ఎత్తిపోతల పథకం నిర్వహణకు ఐదు కోట్లు కేటాయించాలి

***తారకరామా ఎత్తిపోతల పథకం సమస్యల పరిష్కారానికి 17 మందితో పోరాట కమిటీ ఏర్పాటు***

***కమిటీకి కన్వీనర్లు భోగినేని మురళీకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు***

***2026 -2027 ఏడాది ఖరీఫ్ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలని***

***ఫిబ్రవరి 2 కలెక్టర్ ను కలవనున్న కమిటీ***



జి.కొండూరు: **జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తారకరామా ఎత్తిపోతల పథకం మెయింటినెన్స్ ,నిర్వహణకు తక్షణమే రూ.5 కోట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలోని కవులూరు గ్రామం లో రైతు నాయకులు చెరుకూరి శ్రీనివాసరావు ఇంటి వద్ద తారకరామ ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతులతో కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బుద్దిరమేష్ అధ్యక్షతన సదస్సు జరిగింది.ఈ సదస్సు కు విచ్చేసిన జమలయ్య, రైతు సంఘం నేతలు మాట్లాడుతూ వేలాది ఎకరాలకు సాగునీరు అందించి పంటల పండించడానికి ఏర్పాటు చేసిన తారకరామా ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ఎటువంటి మరమ్మతులు నోచుకోలేదన్నారు. రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ పథకం మరమత్తులకు, మెయింటినెన్స్ కు నిధులు లేవని గత ప్రభుత్వం పట్టించుకోక పోవడం, ప్రస్తుతం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలి చేయడం దుర్మార్గమని అన్నారు.ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, విజయవాడ రూరల్ మండలాల్లో పలు గ్రామాల్లో పంటలకు నీరు అందించడానికి తారకరామా ఎత్తిపోతల పథకంలోని మోటార్లు మరియు మెయింటెనెన్స్ కోసం కేవలం రూ.5 కోట్లు ఖర్చు పెడితే 13500 ఎకరాల్లో ప్రతి ఏడాది రెండు పంటలు పండించుకోవచ్చుని తెలిపారు. ఈ పథకం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడమే ముఖ్య కారణమని రైతు నేతలు మండి పడ్డారు.సంవత్సరాల తరబడి ఎడమ, కూడి కాలవలలో పార మట్టి కూడా తీయక పోవడం వల్ల పూడిక పేరుకుపోయిందని,ఇరిగేషన్ పథకాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని రైతుసంఘ నేతలు అన్నారు.ఎడమ,కుడి కాలువలపై ఏడు లిఫ్టు ఉన్నాయని ఈ లిఫ్టులలో ఉన్న మోటార్లు ఏవి సక్రమంగా పనిచేయకపోవడం వల్ల పంట పొలాలకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరం లేని వాటికి కోట్లాది రూపాయ లు ఖర్చు చేస్తున్నారని, సంవత్సరానికి రెండు పంటలు పండించుకునే అవకాశం ఉన్న తారకరామా ఎత్తి పోతల పథకానికి రూ. 5 కోట్లు కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటున్నారు. పోలవరం–బనకచర్ల,పోలవరం– మల్లయ్య సాగర్ల పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతానికి ముందుకు వస్తున్న కూటమి ప్రభుత్వం కొద్ది మొత్తం కూడా తారకరామ ఎత్తిపోతల పథకాన్ని కేటాయించకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుం దని అన్నారు. తారకరామా ఎత్తిపోతల పథకం విస్తరణకు నిర్వహణకు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని,మెయింటెనెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని,ప్రైవేట్ వారికి అప్పగించరాదని పి.జమలయ్య డిమాండ్ చేశారు.

**తూములల్లో పేరుకుపోయిన పూడికను వెంటనే తీయాలి:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యలమందారావు మాట్లాడుతూ ఎడమ కాలవ ప్రారంభం నుండి ముగింపు వరకు మధ్యలో గల గుర్రాల వాగు, తమ్ముడు వాగు, తాడేపల్లి వాగుల నీరు వెళ్లడానికి ఏర్పాటు చేసిన తూములల్లో పేరుకుపోయిన పూడికను వెంటనే తీయాలని, నీరు సునాయాసంగా బయటకు వెళ్లే విధంగా ఏర్పాటులు చేయాలని డిమాండ్ చేశారు. కాల్వల మొత్తం లైనింగ్ చేయాలని కోరారు.తారకరామా కాలవ నీటిని సిమెంట్ బ్రిక్స్ కంపెనీ, ఇటుక బట్టీలు వారు చేపల చెరువులు, రొయ్యల చెరువుల వారు అక్రమంగా వాడుతున్నారు.రైతుల పంట పొలాలకు అందాల్సిన తారకరామా కాలవ నీటిని సిమెంట్ బ్రిక్స్ కంపెనీ యాజమాన్యం, ఇటుక బట్టీలు వారు చేపల చెరువులు, రొయ్యల చెరువుల వారు అక్రమంగా వాడుతున్నారని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ది రమేష్ ఆరోపించారు.అక్రమ నీటి వాడకాన్ని నిరోధించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఎడమ కాలవ పైనుంచి వచ్చే పరిశ్రమల మురుగు నీరు వల్ల పంట పొలాలు దెబ్బతింటు న్నాయని మురుగునీరు రాకోకుండా నిరోధించాలని డిమాండ్ చేశారు.

**'ఎడమ కాలువ సమస్యలపై నిర్దిష్ట అధ్యయనం చేసి నిధులు కేటాయించాలి** రైతు నాయకులు చేరుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎడమ కాలువ ముగింపు నుండి తాడేపల్లి గండి చెరువు వరకు అక్కడ నుంచి పాముల కాలవ వరకు నీరు వెళ్లేందుకు ప్రత్యేక కాలువ త్రవ్వాలని లేదా పైపుల ద్వారా నైనా నీటిని వెళ్లేందుకు నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎడమ కాలువ సమస్యలపై నిర్దిష్ట అధ్యయనం చేసి నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరారు.

**కుడి, ఎడమ కాలవల్లో ఉన్న తూటుకాడ, కిక్కస, గుర్రపు డెక్క తొలగించాలి** కౌలురైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుడి, ఎడమ కాలవలో ఉన్న తూటుకాడ, కిక్కస, గుర్రపు డెక్క పిచ్చి చెట్లు తొలగించి ఏడాది పొడవునా రెండు పంటలు పండించుకోవడానికి నీరు అందించాలని కోరారు.తారకరామా ఎత్తిపోతల పథకం సమస్యలు వాటి పరిష్కారానికి పి.జమలయ్య వ్రాసిన బుక్లెట్ ను ఈ సందర్భంగా రైతు నేతలు ఆవిష్కరించారు.తారకరామా ఎత్తిపోతల పథకం యొక్క లిఫ్టుల లోని మోటార్ల మరమ్మతులు, నిర్వహణకు మరియు విస్తరణకు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 2వ తేదీన విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయకట్టు రైతులతో సామూహికంగా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేయాలని ఈ సదస్సు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

**17 మందితో పోరాట కమిటీ ఏర్పాటు:** తారకరామా ఎత్తిపోతల పథకం సమస్యల పరిష్కారానికి 17 మందితో పోరాట కమిటీని ఈ సదస్సు ఎన్నుకుంది. ఈ కమిటీకి కన్వీనర్లు గా భోగినేని మురళీకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా దేవినేని రమేష్, చెరుకూరి కుటుంబరావు, ఈలప్రోలు వాసు, సమ్మెట శ్రీహరి, ఇస్లావత్ బుడ్డియ్య ,దనేకుల శ్రీను,దనేకుల వెంకటరావు, పజ్జూరు అంజయ్య, దుగ్యాల కొండారెడ్డి, జొన్నలగడ్డ సాంబయ్య,పెయ్యల భోగేశ్వరావు, పజ్జూరు వెంకటరావు, పజ్జూరు అనిల్ తదితరుల తో కమిటీ ఏర్పడింది.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట

## హబ్సిగూడ సర్కిల్ ఏస్ఈ వెంకన్న.



**జవహర్ నగర్, జనవరి 27:(వార్తా ప్రభ)**విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుహబ్సిగూడ సర్కిల్ ఏస్ఈ వెంకన్న తెలిపారు. మంగళవారం హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని, కీసర డివిజన్, బాలాజీ నగర్ సెక్షన్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సిబ్బందిచే చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలాజీ నగర్ లోనీ కస్యూమర్స్ ను కలిసి వారి సమస్యలు ఏంటో తెలుసుకుని త్వరలో నివృత్తి చేస్తామని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ లో చిన్న చిన్న మరమ్మతులు అక్కడి అక్కడే పరిష్కారం చేయడం జరిగింది. చిన్న, చిన్న, సమస్యలను త్వరగా పరిష్కారం చేయడం తో స్థానిక ప్రజలు ఆనందం వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిఈ లింగయ్య, ఏడిఈ నంద కిషోర్, బాలాజీ నగర్ ఏఈ సాంబ శివ రావు, మాజి కార్పొరేటర్ గొడుగు వేణు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# భగవాన్ సినీ ప్రస్థానంలో 25 సినిమాలు పూర్తి

## హనుమాన్ జంక్షన్ లో సన్మానించిన మిత్రులు



**హనుమాన్ జంక్షన్, జనవరి 27(వార్తాప్రభ)** హనుమాన్ జంక్షన్ కు చెందిన సినీ నటుడు దావులూరి భగవంతరావు ( భగవాన్ ) తన 20 సంవత్సరముల సినీ జీవితంలో 25 సినిమాల్లో నటించి వివిధ విభిన్న పాత్రల్లో జీవించారు.25 సినిమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం హనుమాన్ జంక్షన్ కాకాని కల్యాణ మండపంలో సహచర మిత్రులు, అభిమానులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ భగవాన్ సినీ జీవితంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అలాగే స్నేహశీలి భగవాన్ అని అన్నారు.ఆయన్ను పూల దండలతో నూతన శాలువాలతో సన్మానించి బోకేలు అందించారు. భగవాన్ సింహరాశి ,అఖండ 2 , ప్రస్తుతం పెద్ది తదితర సినిమాల్లో నటించారు. భగవాన్ ను సన్మానించిన వారిలో చైర్మన్ చలసాని తో పాటు యలమంచిలి మూర్తి ,నందిగం స్వామి, హనుమంతు నాగేశ్వరరావు,చలసాని రాజా,మిక్కిలినేని ఈశ్వరరావు ,కనిగంటి రంగారావు,గొంది శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లో మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ.. సర్టిఫికెట్ల ప్రదానం.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..




**ఎల్బీనగర్ /వార్తాప్రభ(జనవరి 27):** లింగోజిగూడా డివిజన్ పరిధిలోని సౌభాగ్య నగర్ కమ్యూనిటీ హాల్?లో నిర్వహించిన కుట్టుమిషన్ శిక్షణకు సంబంధించి సర్టిఫికెట్ల ప్రదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. మహిళలకు ఉచిత టైలరింగ్ వారి స్వయం ఉపాధికి దోహదపడుతుందని పేర్కొన్న ఆయన, శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. మహిళా సాధికారతకు ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. మహిళా లబ్ధిదారులు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# వైసీపీ సంస్థాగత నిర్మాణ సమావేశం

అమలాపురం **జనవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పార్టీ గౌరవ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ సారధ్యంలో నేడు వాసర్ల గార్డెన్స్ నందు అమలాపురం నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ (వర్క్ షాప్) సమావేశం నిర్వహించడం జరిగింది.రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొమ్మి ఇశ్రాయేల్ ,కుడుపూడి సూర్యనారాయణ రావు హాజరయ్యారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ ,రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబీ ,రాష్ట్ర కార్యదర్శులుగా చెల్లుబోయిన శ్రీనివాసరావు,వంటెద్దు వెంకన్నాయుడు ,కటకంశెట్టి ఆదిత్య ,అమలాపురం పరిశీలకులు కర్రి పాపరాయుడు ,మాజీ ఎంపీ చింతా అనురాధ ,సంసాని బుల్లి నాని అమలాపురం వైసీపీ అధ్యక్షులు ఎస్ఇసి సభ్యులు కుడుపూడి బాబు కుడుపూడిభరత్ భూషణ్,మండల పార్టీఅధ్యక్షులు,ఎంపీపీ లు,రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయి నాయకులతో పాటు ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు

